# విశాల భారతి

తెలుగు దినపత్రిక

14-07-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ | సంపుటి:4 సంచిక: 190




## కాంగ్రెస్‌లో మండల చిచ్చు

- ఎమ్మెల్యే సామేల్, ఎంపీ చామల వర్గాల పోరు
- హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు
- పోటీ కమిటీలను ప్రకటించిన నర్సారెడ్డి
- రెండు కమిటీలతో కార్యకర్తల సందిగ్ధత
- వివాదం సెటిల్ చేసేందుకు రంగంలోకి జగ్గారెడ్డి

03

మండల కమిటీల ఎంపికపై తీవ్ర విభేదాలు




# రాష్ట్ర అభివృద్ధిపై ఫోకస్

- రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాలి
- ఐఐఎం, మెట్రో-2, ఆర్ఆర్ఆర్, మూసీపై కేంద్రంతో చర్చలు
- తుంగభద్ర నీటి వాటా, నదుల అనుసంధానంలో రాష్ట్రానికి న్యాయం
- ఢిల్లీలో సమాచారం కోసం ప్రత్యేక ఐఏఎస్ అధికారి
- మెట్రో విస్తరణలో ఈటల, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల కీలకం
- కేంద్రంతో సానుకూల ధోరణి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర విశాల ప్రయోజనాల సాధన లక్ష్యంగా ఎంపీలు అంతా పార్టీలకు అతీతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిపారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన అనుమతులు కేంద్రం నుంచి వేగంగా రాబట్టేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని సూచించారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కీలక అంశాలపై ప్రజాభవన్‌లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కలిగి ఉండటం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కన పెట్టి తెలంగాణ ప్రయోజనాల కోసం గళం విప్పాలని ఆయన కోరారు. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ఎంపీలు చొరవ చూపాలని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి బాటలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో వివిధ పార్టీల ఎంపీలు ముఖ్యమంత్రికి మద్దతు ప్రకటించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ప్రాజెక్టుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎంపీలకు వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి

మిగతా 2లో..

# బ్యారేజీల భద్రతే ముఖ్యం

- కాళేశ్వరం బ్యారేజీల్లో నీరు నింపితే కొట్టుకుపోయే ప్రమాదం ఉంది
- రిపేర్లు పూర్తయ్యే వరకు గేట్లు మూయబోమని స్పష్టీకరణ
- దేవాదుల పనులకు రూ. 146 కోట్ల విడుదల
- పెండింగ్‌లో ఉన్న రూ. 194 కోట్ల బిల్లుల చెల్లింపు
- 22 రిజర్వాయర్ల ద్వారా సాగు, తాగునీరు అందించడం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంచలన ప్రకటన చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ బ్యారేజీల్లో నీటిని నింపితే అవి పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. సోమవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంపై నిప్పులు చెరిగారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సీడబ్ల్యూసీ అధికారులు కూడా బ్యారేజీల్లో నీటి నిల్వ అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారని గుర్తుచేశారు. సంపూర్ణంగా రిపేర్లు పూర్తయ్యే వరకు గేట్లు మూసే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. గత పాలకుల అవినీతి, అనాలోచిత నిర్ణయాల వల్లనే ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యతనిస్తూ బ్యారేజీలను రక్షించే ప్రయత్నం చేస్తోంది. నీటిని ఎత్తిపోయవచ్చని ప్రతిపక్షాలు చేస్తున్న గోబెల్స్ ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని భట్టి విక్రమార్క మండిపడ్డారు. నీటిని లిఫ్ట్ చేయాలంటే మేడిగడ్డలో 5 టీఎంసీలు, అన్నారంలో 10 టీఎంసీలు, సుందిళ్లలో 8 టీఎంసీల నీటిని నిల్వ చేయాల్సి ఉంటుందని గణాంకాలతో సహా వివరించారు. పంపుల స్థాయిని అందుకోవాలంటే గేట్లు మూయాలని,

మిగతా 2లో..



## చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ

- చంద్రబాబుకు కొమ్ముకాసేలా రేవంత్ వ్యవహారం
- గురుదక్షిణ చెల్లించుకోవడంపైనే రేవంత్ దృష్టి
- బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే దృష్టి
- తెలంగాణ జల ద్రోహి రేవంత్
- తెలంగాణకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఆదిత్యనాథ్ దాస్
- సమ్మక్క బ్యారేజీని నిర్మించింది కేసీఆర్
- బీఆర్ఎస్ గట్టిగా ప్రశ్నిస్తేనే దేవాదుల వద్దకు వెళ్లారు
- జలవివాదాలపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

03



## కాక రేపుతోన్న వరంగల్ రాజకీయాలు

- నవీన్ రాజ్‌ను వారసుడిగా ప్రాజెక్ట్ చేస్తున్న కొండా దంపతులు
- మురళి స్థానంలో నవీన్ రాజ్ నియోజకవర్గ బాధ్యతల్లో యాక్టివ్
- పాత నేతలను పక్కన పెట్టడంపై పార్టీలో అసంతృప్తి
- నవీన్ రాజ్‌పై సెటిల్మెంట్, రౌడీషీట్ ఆరోపణలు
- రేవూరి, సారయ్య వర్గాలతో ఆధిపత్య పోరు
- కడియం శ్రీహరిపై మంత్రి సురేఖ ఘాటు వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** వరంగల్ తూర్పు రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి కొండా సురేఖ తన ప్రధాన అనుచరుడు నవీన్ రాజ్‌ను ఉద్దేశించి చేసిన ఒక చిన్న కామెంట్ ఇప్పుడు స్థానికంగా పెద్ద సంచలనంగా మారింది. "కొండా మురళి పెద్దపులి.. నవీన్ రాజ్ చిన్నపులి" అంటూ ఆమె నోటి నుంచి వచ్చిన ఆ మాటలు కేవలం ప్రశంసలు కావు, భవిష్యత్ రాజకీయ ప్రవేశానికి పక్కా స్కెచ్ అంటూ విశ్లేషకులు లెక్కలు వేస్తున్నారు. ఒకవైపు పార్టీలో అంతర్గత కుమ్ములాటలు నడుస్తున్న తరుణంలో, ఈ చిన్నపులి డైలాగ్ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తోంది. నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు కొండా ఫ్యామిలీ వేస్తున్న వ్యూహాత్మక అడుగులలో భాగమే ఈ ప్రకటన అని తేలిపోతోంది. వరంగల్ పొలిటికల్ గ్రౌండ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా

మిగతా 2లో..

## షాబాద్ సైకో కిల్లర్ ఆత్మహత్య



- రాజ్‌కుమార్ ఆత్మహత్యతో సైకో కిల్లర్ పర్వం అంతమైంది
- పంజర్ల శివారులో నిందితుడు శవమై కనిపించాడు
- పోలీసుల వేట నుంచి తప్పించుకోలేక పురుగుల మందు తాగి మరణించాడు
- స్థానికుల సమాచారంతో పోలీసులు మృతిని ధృవీకరించారు
- నిందితుడి కోసం 12 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు
- మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, బందోబస్తు నడుమ తరలిస్తున్నారు

02

వర్షా కాలం మొదలై నెల రోజులు దాటిపోతున్నా ఆకాశంలో ఒక్క చినుకు జాడ లేదు. ఎల్ నినో భయంకరమైన ప్రభావంతో కరువు ముంచుకొస్తున్న ఈ క్లిష్ట సమయంలో రైతాంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' తెలంగాణలో ఇంకా అడుగు ముందుకు వేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చాక ఈ స్కీమ్‌ను గ్రాండ్‌గా పునరుద్ధరిస్తామని గట్టిగా హామీ ఇచ్చినప్పటికీ, ఆన్‌లైన్ పోర్టల్‌లో మన రాష్ట్రం ఇంకా యాక్టివ్ కాకపోవడంతో లక్షలాది మంది అన్నదాతలు తీవ్ర అయోమయంలో పడిపోయారు. గత 2020లో ఈ పథకం అశాస్త్రీయంగా ఉందంటూ, ఇదొక బోగస్ వ్యవహారమంటూ నాటి కేసీఆర్ సర్కార్ తప్పుకోవడంతో అప్పటి నుండి పంటలకు అసలు రక్షణే లేకుండా పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు ప్రయోజనాలే పరమావధిగా దీన్ని తిరిగి అమలు చేస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి ముందడుగు పడకుండా కేవలం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు వస్తున్నాయి.

# కరువు కోరల్లో రైతాంగం..!

## అమలు చేస్తామన్న ప్రభుత్వ మాటలు కాగితాలకే పరిమితం

ఈసారి నైరుతి రుతుపవనాల ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని కేంద్ర వాతావరణ శాఖ షాకింగ్ అంచనా వేసింది. దీంతో అలర్ట్ అయిన కేంద్ర వ్యవసాయ శాఖ దేశంలోని 11 రాష్ట్రాల పరిధిలోని 315 జిల్లాల్లో తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఉంటాయని, పంట దిగుబడి ఘోరంగా పడిపోతుందని లెక్కలు కట్టింది. ఈ డేంజర్ జోన్ లిస్టులో తెలంగాణలోని విభిన్న జిల్లాలు కూడా ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు పూర్తిగా నష్టపోయినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి బీమా పథకాల ద్వారా రైతులకు భారీ నష్టపరిహారం ఇవ్వడం ఒక ఆనవాయితీగా వస్తోంది.

- కేంద్ర పోర్టల్‌లో తెలంగాణ యాక్టివ్ కాకపోవడంతో రిజిస్ట్రేషన్లు ఆగాయి
- ఎల్‌నినోతో పంట నష్ట భయం
- ప్రీమియం చెల్లింపుపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- కొత్త సర్కార్ ఆశలు ఫలించలేదు
- పెట్టుబడి నష్టాలు, బీమా రక్షణ లేక సతమతం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన మొదటి టర్ములో మాత్రమే ఈ కేంద్రీయ పథకాన్ని కాస్తో కూస్తో అమలు చేసి, సెకండ్ టర్ములో పూర్తిగా నిలిపివేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీమ్‌లో మళ్లీ చేరుతున్నట్లు ప్రకటించడమే కాకుండా, రైతులు కట్టాల్సిన ప్రీమియంను తామే భరిస్తామని హామీ ఇచ్చినా, పోర్టల్‌లో అప్‌డేట్ లేకపోవడంతో అన్నదాతల్లో ధీమా కరువైంది. ప్రస్తుతం ఎల్ నినో సృష్టించిన వాతావరణ మార్పుల వల్ల తగినంత వర్షాలు పడక, నాటిన విత్తనాలు మొలకెత్తక ప్రాథమిక దశలోనే రైతులకు తీరని నష్టం జరిగింది. దీంతో రాష్ట్ర సాగు రంగానికి తీవ్రమైన దెబ్బ తగిలింది. వరికి ప్రత్యామ్నాయంగా కాస్త లాభదాయకంగా ఉంటుందని భావించి మొక్కజొన్న, పెసర, మినుము, కందులు వంటి ఆరుతడి పంటల వైపు రైతులు మళ్లినప్పటికీ, నేలలో తగినంత తేమ లేక, సాగునీరు అందక ఆ పంటలపై కూడా నీలి నీడలు కమ్ముకున్నాయి. పెట్టిన పెట్టుబడి మట్టిపాలై, అటు ప్రత్యామ్నాయ పంటలు కూడా చేతికి దక్కే పరిస్థితి లేకపోవడంతో లక్షలాది గ్రామీణ రైతాంగ కుటుంబాలు రేపటి గురించి తీవ్రమైన గందరగోళంలో మునిగిపోయాయి. ప్రకృతి సృష్టించే ఇలాంటి దారుణ వైపరీత్యాల నుండి రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి డిజైన్ చేసిన ఈ ఉచిత పంటల బీమా ప్రకటనలు ఆచరణలోకి రాకపోవడం పెద్ద మైనస్ పాయింట్‌గా మారింది. దాదాపు 40 లక్షల మంది రైతులు, సుమారు కోటి ఇరవై లక్షల ఎకరాల విస్తారమైన సాగు భూమి ఈ ఉచిత బీమా పరిధిలోకి రావాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల నుండి ఇప్పటికి ఎలాంటి స్పష్టత రావడం లేదు. దీంతో ఇప్పుడు వర్షాభావం వల్ల జరిగిన భారీ నష్టానికి ప్రభుత్వం నుండి లేదా ఇన్సూరెన్స్ కంపెనీల నుండి సాయం అందుతుందో లేదో తెలియని గందరగోళ పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్నది. కేంద్ర వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో బారిన పడే 315 జిల్లాలలో దాదాపు 111 జిల్లాల్లో సాధారణం కంటే మూడొంతుల వర్షాలు తగ్గిపోయి కేవలం 25 శాతమే వానలు కురిసే ప్రమాదం ఉంది. అందుకే కేంద్రం వీటిని 'హై ప్రయారిటీ' కేటగిరీలో పెట్టింది. మరో 76 జిల్లాల్లో 50 శాతం వర్షాలు పడే అవకాశం ఉండటంతో 'మీడియం' కేటగిరీగా, మిగిలిన 128 జిల్లాలను సాధారణ స్థాయికి దగ్గరగా వర్గీకరించింది. ఈ భయానక వాతావరణ పరిస్థితులను ముందే ఊహించిన కేంద్ర ఆర్థిక శాఖ రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా ఇన్సూరెన్స్ కంపెనీలు ఫసల్ బీమా యోజన ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను సూపర్ ఫాస్ట్‌గా ముగించాలని ఆదేశించింది. ఇందులో నమోదు కాని రైతులకు పంట నష్టపరిహారం అందే అవకాశం లేనందున అర్హులైన ప్రతి ఒక్కరినీ త్వరగా చేర్చాలని స్పష్టం చేసింది. సాధారణంగా ఖరీఫ్ సీజన్‌కు 2 శాతం, రబీ సీజన్‌కు 1.5 శాతం చొప్పున రైతుల నుండి ప్రీమియం వసూలు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఆ భారాన్ని తామే మోస్తామని చెప్పింది. కానీ ఆన్‌లైన్ పోర్టల్‌లో తెలంగాణ ఇంకా ఇన్‌యాక్టివ్‌గానే కొనసాగుతోంది. గతంలో బీఆర్ఎస్ తొలి టర్ములో 2016 నుండి 2020 మధ్యకాలంలో ఈ స్కీమ్ అమలైనప్పుడు లక్షలాది మంది రైతులు ఎన్‌రోల్ చేసుకుని క్లెయిమ్స్ ద్వారా మంచి నష్టపరిహారం పొందారు. గత రికార్డులను పరిశీలిస్తే.. 201617 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 9.73 లక్షల మంది రైతులు రిజిస్టర్ చేసుకోగా, 8.23 లక్షల హెక్టార్ల సాగు భూమికి బీమా రక్షణ లభించింది. ఆ ఏడాది పంట నష్టపోయిన అన్నదాతలకు 2.25 లక్షల క్లెయిమ్‌లు మంజూరయ్యాయి.

మిగతా 2లో..

# రాష్ట్ర అభివృద్ధిపై ఫోకస్

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 విస్తరణ పనులను వేగవంతం చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ, మూసీ నది పునరుజ్జీవనం పనులకు నిధుల సాధన కోసం కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరపాలని ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించుకోవడానికి అవసరమైన లాబీయింగ్ చేయాలని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం వెనుకబడకుండా ఎంపీలందరూ సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ అంశాలపై పూర్తి స్థాయి నివేదికలను ఎంపీలకు అందించడం జరిగింది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలకు సంబంధించి ఇటీవలే కర్ణాటకలో కేంద్ర జలశక్తి మంత్రి సమక్షంలో జరిగిన చర్చల సారాంశాన్ని సీఎం వివరించారు. తుంగభద్ర నుంచి తెలంగాణకు రావాల్సిన నీటి వాటా, గోదావరికావేరి నదుల అనుసంధానం, ఛత్తీస్‌గఢ్ మిగులు జలాల వినియోగం లాంటి ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి గరిష్ట ప్రయోజనం చేకూరేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ ప్రభుత్వం నుంచి రావాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల గురించి కూడా ప్రస్తావించారు. ఆయా ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న అనుమతుల వివరాలను ఎంపీలకు తెలియజేశారు. కేంద్ర జలశక్తి శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి జల వివాదాలను పరిష్కరించుకునేలా కృషి చేయాలని సూచించారు. నీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర వాదనను బలంగా వినిపించాలని కోరారు. ప్రాజెక్టులకు సంబంధించి సాంకేతిక అంశాలను కూడా ఎంపీలకు వివరించారు. ఎంపీలు అడిగే సమాచారం వెంటనే అందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్ కోసం ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌ను ప్రత్యేకంగా నియమించినట్లు వెల్లడించారు. ఏ పార్టీ ఎంపీకి ఏ సమాచారం కావాలన్నా ఆయన ద్వారా వేగంగా



అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే రాష్ట్ర అధికారులతో చర్చించుకోవాలని సూచించారు. ఎంపీలందరికీ తగిన సమాచారం అందజేసేందుకు ప్రత్యేకంగా ఒక కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందించామని తెలిపారు. నిరంతరం సమాచార మార్పిడి జరగడం వల్ల రాష్ట్ర సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని సీఎం పేర్కొన్నారు. ఎంపీలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో డిజిటల్ పద్ధతులను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సహకార ధోరణితోనే ముందుకెళ్తోందని వివరించారు. ఎంపీలకు ఎప్పటికప్పుడు తాజా సమాచారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు ఉంచుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎంపీలు, సీఎస్ సంజయ్ జాజు సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల పురోగతిపై మంత్రులు కూడా ఎంపీలకు వివరణ ఇచ్చారు. పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంపీలు తమ వంతు సహకారం అందించాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో రాష్ట్రానికి వస్తున్న ఇబ్బందుల గురించి కూడా చర్చించారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో సమర్థవంతంగా పనిచేస్తామని ఎంపీలు హామీ ఇచ్చారు. రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనికోసం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల కోసం ఎంపీలు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. అలాగే మూసీ నదిని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ పనులకు కూడా భారీగా నిధులు అవసరమని, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖతో మాట్లాడాలని కోరారు. ఇతర ప్రాజెక్టుల విషయంలో కూడా ఇదే తరహా సహకారం అందాలని కోరారు. తెలంగాణలో పెట్టుబడుల రాకకు మౌలిక వసతులు ఎంతో అవసరమని, ఎంపీలు ఆ దిశగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని చెప్పారు. ఈ భేటీ ద్వారా ప్రాజెక్టులకు కొత్త ఊపు లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముగింపులో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీలందరూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మరోసారి పునరుద్ఘాటించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని కోరారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశం ఎంపీల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రాజెక్టుల వారీగా ఎంపీలకు ఇచ్చిన సమాచారంతో, కేంద్రం వద్ద గళం వినిపించడం సులభతరమవుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎంపీలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం ఎంపీలు తమ నియోజకవర్గ సమస్యల గురించి కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించడంతో ఎంపీలు సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణ అభివృద్ధికి ఈ సమావేశం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశిస్తున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి అడుగులు వేయాలని ఎంపీలు ముక్తకంఠంతో నిర్ణయించుకున్నారు.

## సిద్దాపూర్ – జాకోర పనులపై పోచారం సమీక్ష

### వర్షా భావంలో పంటల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ



**విశాలభారతి, న్యూస్ మోస్రా :** రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న తన కార్యాలయంలో సిద్దాపూర్ రిజర్వాయర్, జాకోర లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై, అలాగే ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, రైతులు సాగు చేసిన పంటలను సంరక్షించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దాపూర్ రిజర్వాయర్, జాకోర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతి, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసే అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, సాగు చేసిన పంటలకు అవసరమైన నీటి సరఫరా, ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం, పంటలను నష్టపోకుండా కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో ఇరిగేషన్ ఇన్‌చార్జ్ చీఫ్ ఇంజనీర్ (CE) దక్షిణామూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (EE) రాజశేఖర్ పాల్గొని ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, పనుల పురోగతి, వర్షాభావ పరిస్థితుల్లో చేపడుతున్న చర్యలపై వివరించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో నీటి అందుబాటు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.


## కాక రేపుతోన్న వరంగల్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

ఈ ఇద్దరు పులుల గురించే ఆసక్తికరమైన చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ ఇతిహాసంలో కొండా దంపతులకు ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ఉంది. గత ఎన్నికల్లో వరంగల్ తూర్పు సెగ్మెంట్ నుంచి ఘన విజయం సాధించిన సురేఖకు రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవి దక్కడంతో ఆమె పరిపాలన వ్యవహారాల్లో బిజీ అయ్యారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో పార్టీ కేడర్ బాగోగులు, స్థానిక పొలిటికల్ మేనేజ్‌మెంట్‌ను ఆమె భర్త మురళి చూసుకునేవారు. అయితే ఆయన కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల వల్ల కొండా దంపతుల నమ్మినబంటు నవీన్ రాజ్ ఇప్పుడు రంగంలోకి దిగారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నడిపించడం, నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకోవడం, స్థానిక ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం వంటి పనుల్లో నవీన్ రాజ్ ఫుల్ యాక్టివ్‌గా మారారు. కొండా ఫ్యామిలీ తర్వాత ఆ రేంజ్ పవర్ సెంటర్ అతనే అని నిరూపించుకుంటున్నారు. ఈ రకమైన వేగవంతమైన ఎదుగుదల సొంత పార్టీలోని కొందరు సీనియర్ లీడర్లకు అస్సలు నచ్చడం లేదు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీని నమ్ముకున్న పాత తరం నాయకులను పక్కనబెట్టడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. నియోజకవర్గంలో జరిగే ఏ ముఖ్యమైన డీల్ అయినా, రాజకీయ నిర్ణయమైనా నవీన్ రాజ్ చేతుల మీదుగానే సాగడంపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ తూర్పు కాంగ్రెస్ మొత్తం కొండా అనుచరుడి చుట్టూనే తిరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు గతంలో అతని పేరు కొన్ని వివాదాల్లో వినపడటం, రౌడీషీట్ కేసులు ఉన్నాయనే ప్రచారం నడుస్తోంది. ల్యాండ్ సెటిల్‌మెంట్ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అతనికి కేటాయించిన ఇద్దరు గన్‌మెన్లను పోలీస్ శాఖ ఉపసంహరించుకోవడం అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. సొంత పార్టీ నేతలతోనే కొండా దంపతులు ఢీ అంటే ఢీ అనడం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. కొద్దిరోజుల క్రితం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డితో జరిగిన పొలిటికల్ వార్ కాంగ్రెస్ వర్గాలను కుదిపేసింది. ఇరు వర్గాల మధ్య విమర్శలు హద్దులు దాటడంతో చివరకు హస్తం అధిష్ఠానం ఎంట్రీ ఇచ్చి నష్టనివారణ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఆ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినా, లోలోపల మాత్రం ఆ వర్గపోరు సెగలు ఇంకా చల్లారలేదు. ఇటు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యతో కూడా కొండా ఫ్యామిలీకి అస్సలు పడటం లేదు. ఫలితంగా వరంగల్ తూర్పు కాంగ్రెస్ స్పష్టంగా రెండు గ్రూపులుగా విడిపోయింది. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధిష్ఠానం దిద్దుబాటు చర్యలు ప్రారంభించినా, స్థానిక నేతలు మాత్రం తగ్గేదేలే అంటున్నారు. మంత్రి సురేఖ కవ్వింపు చర్యలు ఇక్కడితో ఆగలేదు, సీనియర్ లీడర్ కడియం శ్రీహరిపై కూడా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ గూటికి చేరిన కడియం శ్రీహరి నైతిక విలువలు కాపాడుకోవాలని, తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సవాల్ విసిరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కడియం డిప్యూటీ సీఎంగా ఉన్నప్పటి నుంచే ఈ రెండు వర్గాల మధ్య తీవ్ర వైరం నడుస్తోంది. ఆ పాత కక్షల వల్లే కొండా దంపతులు గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. సీన్ కట్ చేస్తే, మొన్నటి ఎన్నికల తర్వాత కడియం కాంగ్రెస్‌కు సపోర్ట్ ఇవ్వడం, తన కూతురు కావ్యను వరంగల్ ఎంపీగా గెలిపించుకోవడం జరిగింది. అయినప్పటికీ వీరిద్దరి మధ్య కోల్డ్ వార్ పీక్స్‌కు చేరింది. ఈ పొలిటికల్ హైడ్రామా నడుస్తున్న టైమ్‌లోనే నవీన్ రాజ్‌ను 'చిన్న పులి' అని పిలవడం వరంగల్ రాజకీయాల్లో సరికొత్త రంగులు పూస్తోంది. ఇది కేవలం మాటల గారడీ కాదు, కొండా ఫ్యామిలీ తమ తదుపరి వారసుడిని జనాల్లోకి వదులుతోందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ, ఈ చిన్నపులి ఎంట్రీతో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రత్యర్థులను దెబ్బకొట్టడానికి, తమ గ్రూప్ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి కొండా సురేఖ వేసిన ఈ మాస్టర్ ప్లాన్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.



## షాబాద్ సైకో కిల్లర్ ఆత్మహత్య



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

షాబాద్ సైకో కిల్లర్ రాజ్ కుమార్ భీభత్సానికి ఎట్టకేలకు తెరపడింది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని పంజర్ల గ్రామ శివారులో ఈ కిరాతకుడు సోమవారం నాడు శవమై కనిపించాడు. పోలీసులు తన కోసం జల్లెడ పడుతున్నారనే భయంతో, తప్పించుకునే దారి లేక అతడు పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు. స్థానికులు మృతదేహాన్ని గమనించి వెంటనే వంద నంబర్‌కు డయల్ చేసి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చనిపోయింది సైకో కిల్లర్ రాజ్ కుమారేనని నిర్ధారించారు. సమాజంలో తీవ్ర కలకలం రేపిన ఒక సీరియల్ మర్డర్ మిస్టరీ ఇలా నిందితుడి ఆత్మహత్యతో ముగిసింది. ప్రజలను భయాందోళనలకు గురిచేసిన ఈ నెత్తుటి అధ్యాయం చివరకు విషాదాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల నుండి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పంజర్ల గ్రామం రాజ్ కుమార్ మేనమామ ఊరు కావడంతో అతడు ఇక్కడికి దాక్కునేందుకు వచ్చి ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహం పక్కనే పురుగుల మందు సీసా దొరకడంతో పోలీసులు ఇది ఖచ్చితంగా ఆత్మహత్యేనని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ చేదు వార్తను రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు చేరవేయగా, వారు ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. పంచనామా ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత శవాన్ని పోస్టుమార్టం పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు అక్కడ భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించారు. నిందితుడి ఆత్మహత్యతో కేసు అనేక మలుపులు తిరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ సైకో కిల్లర్‌ను పట్టుకోవడం కోసం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా రంగంలోకి దిగారు. ఏకంగా పన్నెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి అడవులు, గుట్టలు, పాడుబడిన ఇళ్లను జల్లెడ పట్టారు. నిందితుడి ఆచూకీ కనుగొనడం పోలీసులకు సవాలుగా మారడంతో, అతడి సమాచారం అందించిన వారికి రెండు లక్షల రూపాయల భారీ రివార్డును కూడా ప్రకటించారు. అతడు ఎక్కడో ఒకచోట ఖచ్చితంగా దొరుకుతాడని భావిస్తున్న తరుణంలో ఈ ఆత్మహత్య వార్త వెలుగులోకి వచ్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని, క్షేత్రస్థాయి నిఘా వర్గాలను ఉపయోగించి తీవ్రంగా వేట సాగిస్తున్న క్రమంలోనే రాజ్ కుమార్ తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. తప్పించుకునే మార్గాలన్నీ మూసుకుపోవడంతో దొరికిపోయి జైలుకు వెళ్లడం కంటే చావే మేలని భావించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. రాజ్ కుమార్ చేసిన నేరాల తీవ్రత రీత్యా అతడిని పట్టుకోవడానికి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిరంతర నిఘా పెట్టారు. రంగారెడ్డి జిల్లా సరిహద్దులను అష్టదిగ్బంధనం చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సోషల్ మీడియాలో అతడి ఫోటోలు వైరల్ కావడంతో సమాజంలో అందరూ అప్రమత్తంగా ఉన్నారు. పోలీసులు వేసిన పక్కా వ్యూహం వల్ల నిందితుడికి ఆహారం, నీరు దొరకడం కూడా కష్టంగా మారింది. తన సొంత వాళ్లు కూడా దూరం పెట్టడంతో తీవ్ర నిరాశకు లోనైన రాజ్ కుమార్, తన మేనమామ ఊరి శివారు ప్రాంతాన్ని తన చివరి స్థావరంగా ఎంచుకున్నాడు. పోలీసుల వేట తీవ్రం కావడమే అతడిని ఆత్మహత్య వైపు నడిపించిందని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ కేసును త్వరగా చేధించాలనే పోలీసుల పట్టుదల చివరకు నిందితుడిని లొంగిపోయేలా లేదా ప్రాణాలు తీసుకునేలా చేసింది. ఈ సైకో కిల్లర్ మరణంతో షాబాద్, కొత్తూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్నారు. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో ఒంటరిగా బయటకు రావాలంటేనే జనాలు గజగజ వణికిపోయారు. ఎప్పుడు ఎటువైపు నుండి వచ్చి దాడి చేస్తాడో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు సాయంత్రం అయితే ఇళ్లకే పరిమితం అయ్యారు. ఇప్పుడు నిందితుడి శవం దొరకడంతో ఆ భయాందోళనలన్నీ ఒక్కసారిగా తొలగిపోయాయి. గ్రామంలో మళ్లీ పాత రోజులు, ప్రశాంత వాతావరణం తిరిగి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. క్రూరమైన మనస్తత్వంతో వరుస హత్యలకు పాల్పడిన వ్యక్తి ఇలాంటి దీనస్థితిలో చనిపోవడం ప్రకృతి ఇచ్చిన తీర్పుగా కొందరు భావిస్తున్నారు. ఈ భయానక వాతావరణం ముగియడం అందరికీ పెద్ద ఉపశమనం కలిగించింది. పోలీసులు ఈ కేసును పూర్తిగా క్లోజ్ చేయడానికి మరికొన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంది. రాజ్ కుమార్ ఆత్మహత్యకు ముందు ఎవరినైనా కలిశాడా, ఎవరికైనా ఫోన్ చేశాడా అనే కోణంలో కాల్ డేటాను పరిశీలిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మరణానికి గల ఖచ్చితమైన కారణాలు, సమయం అధికారికంగా తెలుస్తాయి. నిందితుడు చనిపోయినా అతడికి ఎవరైనా ఆశ్రయం ఇచ్చారా, సహకరించారా అనే అంశాలపై విచారణ కొనసాగుతుంది. ఈ ఘోర కలికి కారణమైన సైకో కిల్లర్ కథ ముగిసినా, అతడు సృష్టించిన క్షతాలు బాధితుల కుటుంబాలలో ఎప్పటికీ ఉండిపోతాయి. నేరం చేసిన వాడు చట్టం నుండి తప్పించుకున్నా, ప్రకృతి శిక్ష నుండి తప్పించుకోలేడనే సత్యాన్ని ఈ సంఘటన నిరూపించింది. దీంతో ఈ సంచలన కేసు ముగింపు దశకు చేరుకుంది.

# బ్యారేజీల భద్రతే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

అయితే అలా చేస్తే బ్యారేజీలు కొట్టుకుపోయే ముప్పు ఉందని హెచ్చరించారు. భారీ రిస్క్ తీసుకుని నీటిని నింపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి ప్రాజెక్టులను నిర్మించిన వారిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాంకేతిక నివేదికలను అనుసరించే ముందడుగు వేస్తున్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అవాస్తవాలతో విమర్శలు చేయడం రాజకీయాలకే పరిమితం కావాలని సూచించారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం ప్రభుత్వం తక్షణమే రూ.146 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇందులో భూసేకరణ కోసం రూ.58 కోట్లు, వివిధ పనుల కోసం రూ.74 కోట్లు, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ నిర్వహణ కోసం రూ.14 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రూ.194 కోట్ల బిల్లులను కూడా వెంటనే విడుదల చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధుల విడుదలతో దేవాదుల ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు స్పష్టం చేశారు. సాగునీటి రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రైతుల సంక్షేమమే తమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. దశాబ్దాలుగా ఆగిపోయిన పనులను పూర్తిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వారు పేర్కొన్నారు. నిధుల కొరత లేకుండా ప్రాజెక్టులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ముందుగానే ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పక్కా యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తోందని మంత్రులు చెప్పారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని మొత్తం 22 రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నీటి నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. ఎల్‌నినో వల్ల వచ్చే సాధ్యమైన ఇబ్బందులను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకుంటున్నామని వివరించారు. వ్యవసాయ రంగం కుంటుపడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నీటి లభ్యతను బట్టి పంపిణీ జరుపుతామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. నీటి వృథాను అరికట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని మంత్రులు పేర్కొన్నారు. సమర్థవంతమైన పాలనతో కరువును జయిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. దేవాదులలో ఉన్న 10 పంపుల్లో ఇప్పటికే 7 పంపులు పనిచేస్తున్నాయని, మరో ఒకటి రెండు రోజుల్లో మిగిలిన పంపులను కూడా నిరంతరాయంగా నడుపుతామని మంత్రులు స్పష్టం చేశారు. మొత్తం 10 పంపులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ దేవాదుల కింద ఉన్న 12 జిల్లాలకు పుష్కలంగా నీరందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నిర్ణయం వల్ల గోదావరి పరివాహక ప్రాంతంలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందుతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల రైతాంగానికి ఇది ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. పంటలకు నీరందించే విషయంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రైతులందరికీ సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతాయని తెలిపారు. పంప్ హౌస్ల పనితీరును స్వయంగా పర్యవేక్షిస్తున్నామని మంత్రులు చెప్పారు. నిరంతర నీటి సరఫరా కోసం ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేశామని వారు వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల్లో నాణ్యత లోపించిందని, అందుకే ప్రస్తుత సమస్యలు ఎదురవుతున్నాయని మంత్రులు ఘాటుగా విమర్శించారు. తొందరపాటు నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆరోపించారు. శాస్త్రీయ దృక్పథం లేకుండా ప్రాజెక్టులను కట్టడం వల్లే నేడు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. ప్రజల సొమ్మును వృథా చేశారని మండిపడ్డారు. భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అందుకే నిపుణుల సలహాలు తీసుకుంటున్నామని వివరించారు. జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల భద్రతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిపుణుల కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు, ప్రజలకు మంత్రులు పిలుపునిచ్చారు. ముగింపుగా, రాష్ట్రంలో సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వివాదం ఒక హెచ్చరికగా తీసుకుని భవిష్యత్తు ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతూ, అదే సమయంలో ప్రాజెక్టుల భద్రతను కాపాడతామని హామీ ఇచ్చారు. రైతులకు మేలు చేసే పనుల్లో ఎటువంటి వెనుకంజ వేయబోమని పేర్కొన్నారు. ఎల్‌నినో సవాళ్లను అధిగమిస్తామని, ప్రజలందరికీ తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతామని మంత్రులు పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. ఆశాజనకమైన పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలనను అందిస్తామని మంత్రులు పునరుద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వారు ముక్తకంఠంతో చెప్పారు.



## జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాత్రల పంపిణీ

**రాజేంద్రనగర్,విశాల భారతి :** నార్సింగి: జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్సింగి పరిధిలోని ప్రైమరీ స్కూల్, హై స్కూల్ మరియు సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో బాలబాలికలకు నూలు పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకుని నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాకేష్ (ఎంబిబిఎస్), మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి, డిపిఎంఓ ఆఫీసర్ లింగా నాయక్, సూపర్వైజర్ అమితుల్లా ఆజం పాల్గొన్నారు. అలాగే నార్సింగి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం బి. సుదర్శన్ రెడ్డి, నార్సింగి హై స్కూల్ ప్రిన్సిపల్ రామేశ్వరి గౌడ్, హెల్త్ అసిస్టెంట్ జయమ్మ, ఆశా వర్కర్ లతా, నార్సింగి మాజీ ఎంపీటీసీ జల్లి సాయిరాం ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, స్వచ్ఛమైన నీరు తాగడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా నూలు పురుగుల సమస్యను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.





## కరువు కోరల్లో రైతాంగం..!

మొదటిపేజీ తరువాయి

అలాగే 201718లో రికార్డు స్థాయిలో 10.90 లక్షల మంది రైతులు నమోదు చేసుకోగా, 10.61 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికి బీమా అందింది, తద్వారా అత్యధికంగా 4.43 లక్షల క్లెయిమ్‌లు లబ్ధిదారులకు చేరాయి. ఆ తర్వాతి సంవత్సరాల్లో నమోదు కొంత తగ్గి 201920 నాటికి 8.17 లక్షల మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 7.84 లక్షల హెక్టార్ల భూమికి రక్షణ లభించింది. ఇప్పుడు కరువు ముంగిట నిలిచిన తెలంగాణ రైతులకు పరిహారం ఎలా అందుతుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. కాబట్టి ముఖ్యమంత్రి వెంటనే ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి అన్నదాతల్లో కొత్త ధీమా నింపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నులిపురుగుల నిర్మూలనతోనే బాలల ఆరోగ్యం: కలెక్టర్ ప్రతిమా సింగ్



**విశాలభారతి, మెదక్ ప్రతినిధి :** బాలల్లో నులిపురుగుల నివారణతోనే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించి నులిపురుగుల వ్యాప్తిని అరికట్టేందుకు సహకరించాలని సూచించారు. అల్బెండజోల్ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేశ్వర్, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యంతో కలిసి విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి స్వయంగా వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కోవాలని సూచించారు. మట్టిలో ఆడుకోవడం వల్ల నులిపురుగుల గుడ్లు చేతుల ద్వారా శరీరంలోకి చేరి కడుపులో పెరిగి, పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలకు కారణమవుతాయని వివరించారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల్లో శారీరక దృఢత్వం, మానసిక వికాసం మెరుగుపడి చదువు, ఆటపాటల్లో చురుకుదనం పెరుగుతుందని తెలిపారు. అందువల్ల 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలిక తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను అందజేస్తోందన్నారు. పిల్లలు పాదరక్షలు ధరించడం, గోర్లు చిన్నగా ఉంచుకోవడం, పండ్లు శుభ్రమైన నీటితో కడిగి తినడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేశ్వర్ మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెప్పారు.

# కాంగ్రెస్‌లో 'మండల' చిచ్చు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మండల కమిటీల నియామకం చిచ్చు రేపుతోంది. ఉమ్మడి నల్లగొండ, వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో ప్రెసిడెంట్ల ఎంపిక వ్యవహారం లీడర్ల మధ్య గ్రూప్ వార్‌ను రోడ్డుకెక్కించింది. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని తుంగతుర్తి, నాగార్జున సాగర్, కోదాడ, మునుగోడు, మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో ఈ వర్గపోరు పీక్స్‌కు చేరింది. స్థానిక ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. గ్రౌండ్ లెవెల్ లీడర్లు తమ అనుచరులకే సీట్లు దక్కాలని పట్టుబడుతుండటంతో పార్టీ క్యాడర్‌లో తీవ్ర గందరగోళం నెలకొంది. నిన్నమొన్నటి వరకు కలిసి పనిచేసిన నేతలు ఇప్పుడు మండల పదవుల కోసం బాహాబాహికి దిగుతున్నారు. అధిష్ఠానం వద్ద ఈ పంచాయతీలు తేలకపోవడంతో గాంధీ భవన్ వేదికగా రచ్చ సాగుతోంది. ఈ వ్యవహారం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా మారడంతో స్టేట్ లీడర్షిప్ సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో మండల కమిటీల రగడ పీసీసీ కోర్టుకు చేరింది. ఇక్కడ లోకల్ ఎమ్మెల్యే మందుల సామేల్ ఒకవైపు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వర్గాలు మరోవైపు గట్టిగా తలపడుతున్నాయి. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల కమిటీలను రద్దు చేయాలంటూ ఎంపీ చామల పీసీసీకి లేఖ రాయడంతో గొడవ మరింత ముదిరింది. స్టేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ వివాదాన్ని పరిష్కరించే బాధ్యతలను వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి అప్పగించారు. జగ్గారెడ్డి శనివారం ఎంపీ చామల అనుచరులతో మాట్లాడగా, ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్ తో భేటీ అయ్యారు. సామేల్ కి సపోర్ట్‌గా తొమ్మిది మండలాల ప్రెసిడెంట్లు, భారీగా కార్యకర్తలు గాంధీ భవన్‌కు తరలివచ్చి నినాదాలు



చేయడంతో అక్కడ టెన్షన్ వాతావరణం కనిపించింది. జగ్గారెడ్డితో భేటీ ముగిసిన తర్వాత ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తున్నట్లుగా తను ఏ ఒక్క మండలంలోనూ బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి ప్రెసిడెంట్ పదవులు ఇవ్వలేదని క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకే ఈ బాధ్యతలు అప్పగించామని స్పష్టం చేశారు. ఇప్పుడున్న తొమ్మిది మంది అధ్యక్షులను ఎవరూ కదిలించలేరంటూ గట్టిగా హెచ్చరించారు. కావాలనే కొందరు తనను టార్గెట్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా తన హక్కులకు భంగం కలగనంత వరకు ఓపికగా ఉంటానని, హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే మాత్రం ఖచ్చితంగా తిరుగుబాటు చేస్తానని సామేల్ తేల్చి చెప్పారు. పార్టీని కొందరు తమ సొంత సంస్థానంగా భావిస్తున్నారని, అవసరమైతే పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలను కలుస్తానన్నారు. గజ్వేల్ కాంగ్రెస్ లో పరిణామాలు మరింత విచిత్రంగా మారాయి. పీసీసీ అధికారికంగా ప్రకటించిన మండల కమిటీలను వ్యతిరేకిస్తూ సీనియర్ లీడర్ తూంకుంట నర్సారెడ్డి ఏకంగా పోటీ కమిటీలను అనౌన్స్ చేశారు. నర్సారెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ హైకమాండ్ ఆదేశాలను ధిక్కరించడమేనంటూ ఆయన వ్యతిరేక వర్గీయులు తీవ్రంగా మండిపడుతున్నారు. ముఖ్యంగా మనోహరాబాద్, తూప్రాన్ మండల కమిటీల ప్రెసిడెంట్ల ఎంపికపై నర్సారెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తన అనుచరులను పక్కన పెట్టడాన్ని జీర్ణించుకోలేక తనే సొంతంగా మరో కమిటీని ప్రకటించడంతో గ్రూప్ వార్ ఓపెన్ అయిపోయింది. ఒక్కో మండలంలో రెండు వేర్వేరు కమిటీలు చలామణి అవుతుండటంతో అసలైన ప్రెసిడెంట్ ఎవరో తెలియక సాదాసీదా కాంగ్రెస్ కేడర్ తీవ్ర అయోమయంలో మునిగిపోయింది. లీడర్ల ఇగోల వల్ల పార్టీ నష్టపోతోందని కార్యకర్తలు వాపోతున్నారు. మండల కమిటీల ఎంపిక విషయంలో లీడర్ల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో తమకు అనుకూలమైన వారే అధ్యక్షులుగా ఉండాలని కోరుకుంటున్నారు. అటు పార్లమెంట్ పరిధిలో పట్టు కోసం ఎంపీలు తమ అనుచరులకు పదవులు ఇప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరి మధ్య సమన్వయం కుదరకపోవడంతోనే ఉమ్మడి నల్లగొండ, వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో లొల్లి మొదలైంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడిన పాత కాంగ్రెస్ నేతలను కాదని, వలస వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారనే అసంతృప్తి కూడా లీడర్లలో వ్యక్తమవుతోంది. ఈ అంతర్గత విభేదాలు ఇలాగే కొనసాగితే రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీకి పెద్ద దెబ్బ తగిలే ప్రమాదం ఉందని పొలిటికల్ ఎనలిస్టులు భావిస్తున్నారు. గ్రౌండ్ లెవెల్ లో గ్రూపులను కంట్రోల్ చేయడం లీడర్షిప్ కు సవాల్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా రచ్చకెక్కుతున్న ఈ మండల కమిటీల పంచాయతీలను సెటిల్ చేయడానికి పీసీసీ సీరియస్‌గా ట్రై చేస్తోంది. గాంధీ భవన్ కు క్యూ కడుతున్న లీడర్లను బుజ్జగించేందుకు సీనియర్లను రంగంలోకి దించింది. జగ్గారెడ్డి లాంటి ఫైర్ బ్రాండ్ లీడర్లు రంగంలోకి దిగి ఇరు వర్గాలతో విడివిడిగా మాట్లాడుతున్నారు. ఎక్కడా పోటీ కమిటీలు వేయకుండా, పార్టీ లైన్ దాటకుండా గట్టి వార్నింగ్‌లు ఇస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ రిపోర్టులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం పవర్‌లో ఉన్న టైమ్‌లో ఇలాంటి గొడవలు గ్రౌండ్ లెవెల్ లో క్యాడర్ స్థైర్యాన్ని దెబ్బతీస్తాయని హైకమాండ్ ఆందోళన చెందుతోంది. మరికొన్ని రోజుల్లో అందరికీ నచ్చేలా ఫైనల్ డెసిషన్ తీసుకుని ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని లీడర్షిప్ ప్లాన్ చేస్తోంది. ఈ వారంలోనే మరికొన్ని జిల్లాల లీడర్లతో పీసీసీ భేటీ కానుంది.

# చంద్రబాబుకు రేవంత్ 'గురుదక్షిణ'

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ జల ప్రయోజనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు ప్లేట్‌లో పెట్టి మరీ 'గురుదక్షిణ'గా సమర్పిస్తున్నారని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. సంగారెడ్డి వేదికగా జరిగిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ సర్కార్ సాగిస్తున్న ఇరిగేషన్ డ్రామాలను ఆయన బట్టబయలు చేశారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వివాదంలో తెలంగాణ హక్కుల రక్షణ కోసం సుప్రీంకోర్టు వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం, కావాలనే లొసుగులతో కూడిన బలహీనమైన పిటిషన్ వేసిందని సంచలన ఆరోపణలు గుప్పించారు. ప్రభుత్వ వ్యూహాత్మక లోపాల వల్లే అత్యున్నత న్యాయస్థానంలో ఆ కేసు డిస్మిస్ అయిందని ధ్వజమెత్తారు. ఢిల్లీ పెద్దల కనుసన్నల్లో, సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ మేరకే అడ్వొకేట్ జనరల్ బృందం ఈ తరహా లోపభూయిష్టమైన సూట్ దాఖలు చేసిందని విమర్శించారు. కేవలం ఏపీ ప్రయోజనాలకు మేలు చేకూర్చేందుకే న్యాయ పోరాటాన్ని పక్కదారి పట్టించారని హరీశ్ రావు మండిపడ్డారు. బనకచర్ల, నల్లమల సాగర్ ప్రాజెక్టుల నిర్మాణాల విషయంలో కాంగ్రెస్ సర్కార్ మొదటి నుంచి పొరుగు రాష్ట్రానికి పరోక్షంగా పూర్తి సహకారం అందిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టిగా నిలదీసి, ప్రజల్లోకి నిజాలు తీసుకెళ్లిన తర్వాతే ఈ ప్రభుత్వం నిద్ర లేచిందని ఎద్దేవా చేశారు. తప్పులు కప్పిపుచ్చుకోవడానికి వీలుగా బ్యాక్‌డేట్ వేసి మరీ కేంద్రానికి లేఖలు రాస్తూ నయా నాటకానికి తెరలేపిందని మండిపడ్డారు. "కొట్టినట్లు చేయాలి.. దెబ్బ తాకకూడదు..ప్రాజెక్టు ఆపినట్లు బిల్డప్ ఇవ్వాలి.. కానీ పనులు మాత్రం ఆగకూడదు" అనే రీతిలో కాంగ్రెస్ వైఖరి ఉందన్నారు. గత ఏడు నెలల సుదీర్ఘ కాలంలో తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఒక్క బలమైన చట్టపరమైన అడుగు కూడా ఈ ప్రభుత్వం ఎందుకు వేయలేకపోయిందో సమాధానం చెప్పాలని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. 4ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇద్దరూ లోపాయికారీగా కుమ్మక్కు అయ్యారనడానికి ఇరిగేషన్ శాఖ తీసుకుంటున్న నిర్ణయాలే ప్రత్యక్ష సాక్ష్యాలని హరీశ్ రావు ఆరోపించారు. కేంద్ర పరిధిలో ఎలాంటి చర్చలు లేవు, కొత్త కమిటీల అవసరం లేదంటూ




మొదట కలరింగ్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం, తీరా డిసెంబర్ 15, 2025న ఏపీ ప్రత్యేక కమిటీ వేయగానే తోక ముడిచిందన్నారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే, అంటే డిసెంబర్ 23న తెలంగాణ తరఫున కూడా హడావుడిగా కమిటీ వేసి ఏపీ నిర్ణయాలకు వలస వెళ్ళిందని గుర్తుచేశారు. గతంలో తెలంగాణ ప్రయోజనాలకు గండికొట్టిన ఆదిత్యనాథ్ దాస్‌ను ఏపీ సీఎం సిఫార్సుతోనే ఇక్కడి నీటిపారుదల సలహాదారుగా నియమించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు కేవలం రాజకీయ ఉద్యమ ద్రోహి మాత్రమే కాదు, శాశ్వత జల ద్రోహిగా మిగిలిపోతారని దుయ్యబట్టారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయించిన 90 టీఎంసీల కృష్ణా జలాలు తెలంగాణ సమాజానికి దక్కిన చట్టబద్ధమైన హక్కని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నీటి వినియోగానికి ఎవరి వద్ద నుంచీ ఎలాంటి ఎన్ఓసీ (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) తీసుకోవాల్సిన అవసరం అస్సలు లేదని తేల్చి చెప్పారు. పోలవరం ఇంటర్‌లింకింగ్ ప్రతిపాదనలకు తెలంగాణ ప్రభుత్వం గనుక గుడ్డిగా అనుమతులు ఇస్తే, భవిష్యత్తులో రాష్ట్రం తీవ్రమైన నీటి సంక్షోభంలో మునిగిపోతుందని హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలకులకు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణపై కనీస అవగాహన లేదని, కేవలం రాజకీయ ఆవేశంతోనే కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. అసలు దేవాదుల ప్రాజెక్టు ఏ నదీ బేసిన్‌లో ఉందో, నల్లమల అడవులు ఎక్కడ విస్తరించి ఉన్నాయో కూడా తెలియని అజ్ఞానంలో ఈ ఇరిగేషన్ మంత్రులు ఉన్నారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి గట్టిగా నిలదీసిన తర్వాతే మంత్రులు దేవాదుల ప్రాజెక్టు వైపు కన్నెత్తి చూశారని, మోటార్లు ఆన్ చేశారని హరీశ్ రావు వివరించారు. దేవాదుల పరిధిలో ఉన్న మొత్తం పది భారీ మోటార్లకు గాను ప్రస్తుతం కేవలం ఆరు మోటార్లు మాత్రమే నడుస్తున్నాయని క్షేత్రస్థాయి గణాంకాలను బయటపెట్టారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దేవాదుల నీటి సరఫరాపై నిఖార్సయిన అబద్ధాలు చెప్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ముందుచూపుతో సమ్మక్క బ్యారేజీని నిర్మించడం వల్లే, ఈరోజు దేవాదుల ఇన్ టేక్ బావులకు పుష్కలంగా నీరు అందుతోందని గుర్తుచేశారు. కేసీఆర్ నిర్మించిన ఆస్తులను వాడుకుంటూ, కాంగ్రెస్ నేతలు ఉత్తుత్తి క్రెడిట్ కోసం ప్రాకులాడుతున్నారని కౌంటర్ ఇచ్చారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో శంకుస్థాపన చేసిన దేవాదుల ప్రాజెక్టు పనులు దశాబ్దాల పాటు నత్తనడకన సాగాయని హరీశ్ రావు మ్యాప్స్, డేటాతో సహా వివరించారు. మలిదశ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా రీఇంజినీరింగ్ చేసిందని స్పష్టం చేశారు. ఎన్నో అడ్డంకులను అధిగమించి మూడో దశ పనులను రికార్డు సమయంలో పూర్తి చేసి ప్రగతి చూపించామన్నారు. కష్టతరమైన 30 వేల ఎకరాల భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, ఏకంగా 3 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ సర్కార్‌దేనని హరీశ్ రావు గణాంకాలతో నిరూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఏపీ ప్రయోజనాల కోసం మోకరిల్లడం ఆపి, తెలంగాణ రైతాంగ జల హక్కుల కోసం నిజాయితీగా పోరాడాలని డిమాండ్ చేశారు.

## రక్త పిశాచి రేవంత్.. రక్తం తీసుకొని
# రైతులకు నీళ్లు ఇవ్వు

- బీఆర్ఎస్ రక్తదాన శిబిరం

**విశాలభారతి, సిద్దిపేట:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సిద్దిపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్నంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. "రేవంత్ రక్తదాహర్తికి మా రక్తదానం" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు 20 యూనిట్ల రక్తాన్ని సేకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల పంట పొలాల్లో కేసీఆర్, హరీష్ రావును కోసి వారి రక్తం చల్లాలంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేయాలని ప్రశ్నించిన నాయకులపై ముఖ్యమంత్రి స్థాయిలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు. రైతుల కష్టాలు తీరేందుకు తమ రక్తం అవసరమైతే రక్తదానం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సిద్దిపేటలో సేకరించిన రక్తాన్ని ముఖ్యమంత్రి నివాసానికి పంపిస్తామని, రైతుల సమస్యలపై దృష్టి సారించి వెంటనే కాళేశ్వరం మోటార్లు ప్రారంభించి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నీరు అందించకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్న ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రైతాంగానికి వెంటనే సాగునీరు విడుదల చేయాలని, లేకపోతే రైతుల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల సాయిరాం, ఎల్లారెడ్డి, కొండం సంపత్ రెడ్డి, కాముని శ్రీనివాస్, కోల రమేష్ గౌడ్, గ్యాదరి రవీందర్, శ్రీకాంత్ గౌడ్, జంగిటి శ్రీనివాస్, సాయి ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రక్త పిశాచి రేవంత్.. మా రక్తం తీసుకొని రైతులకు నీళ్లు ఇవ్వు: బీఆర్ఎస్ రక్తదాన శిబిరం చట్టం సిద్దిపేట ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సిద్దిపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్నంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. "రేవంత్ రక్తదాహర్తికి మా రక్తదానం" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు 20 యూనిట్ల రక్తాన్ని సేకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల పంట పొలాల్లో కేసీఆర్, హరీష్ రావును కోసి వారి రక్తం చల్లాలంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేయాలని ప్రశ్నించిన నాయకులపై ముఖ్యమంత్రి స్థాయిలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు. రైతుల కష్టాలు తీరేందుకు తమ రక్తం అవసరమైతే రక్తదానం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సిద్దిపేటలో సేకరించిన రక్తాన్ని ముఖ్యమంత్రి నివాసానికి పంపిస్తామని, రైతుల సమస్యలపై దృష్టి సారించి వెంటనే కాళేశ్వరం మోటార్లు ప్రారంభించి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నీరు అందించకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్న ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

- వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టిన బస్సు.. తలపై నుంచి వెళ్లిన వెనుక చక్రాలు
- భార్య ఫిర్యాదుతో కేసు నమోదు – హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శంకర య్య వెల్లడి



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్‌లోని సూర్యనగర్ కాలనీకి చెందిన చౌడబోయిన ఆదినారాయణ (35), తండ్రి వెంకటేశ్వర్లు, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం ఆటోనగర్‌లో ఇసుక పనులు ముగించుకుని తన స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం (నంబర్ TS07GW2704)పై ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలోని సర్వీస్ రోడ్డుకు చేరుకోగానే, వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు (నంబర్ TS04Z0260)ను డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఢీకొట్టిన ప్రభావంతో ఆదినారాయణ రోడ్డుపై పడిపోగా, బస్సు వెనుక చక్రాలు ఆయన తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న హయత్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి భార్య చౌడబోయిన పుణ్యవతి ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు. ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# వ్యవస్థ వైఫల్యంతోనే 6 ప్రాణాలు బలి

- పోక్సో నిందితుడు జైలు నుంచి వచ్చి ఆరుగురిని హత్య చేయడం సంచలనం
- పోలీసుల నిర్లక్ష్యంతోనే నిందితుడికి బెయిల్ లభించిందని ఆరోపణ
- అధికారుల లంచగొండితనం వల్లే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని మండిపాటు
- కాంగ్రెస్ పాలనలో మహిళల భద్రత ప్రమాదంలో ఉందని ఆవేదన
- శాంతిభద్రతల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- వ్యవస్థలోని లోపాలపై మహిళల్లో తీవ్ర భయాందోళన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన షాబాద్ నరమేధం వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన సమాజంలో భయాందోళనలు నింపింది. ఈ ఉదంతంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి తీవ్రంగా స్పందించారు. వ్యవస్థల్లో నెలకొన్న లోపాల వల్లే ఇలాంటి ఘాతుకాలు పునరావృతమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



పోలీసుల నిర్లక్ష్యమే ఈ మారణహోమానికి ప్రధాన కారణమని విజయశాంతి ఆరోపణలు గుప్పించారు. వ్యవస్థలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని ఆమె విచారం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇటువంటి ఘటనలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. చట్టం తన పని తాను సక్రమంగా నిర్వహించకపోతే సమాజంలో అరాచకాలు పెరిగిపోతాయని ఆమె హెచ్చరించారు. ఈ కేసులో వాస్తవాలు బయటకు రావాలని ఆమె గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన నిందితుడు రాజ్ కుమార్ జైలు నుంచి బెయిలుపై విడుదలవ్వడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. ఆరుగురిని అతి కిరాతకంగా పొట్టన పెట్టుకున్న ఈ హంతకుడు పోలీసుల కళ్లు గప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. చివరకు విషపూరితమైన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో ఈ కేసులో కీలక ఆధారాలు దొరక్కుండా పోయాయి. పోలీసులు ఈ కేసును ఇంతటితో మూసివేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే నిందితుడు జైలు నుంచి ఎలా బయటకు వచ్చాడనేది ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రధాన ప్రశ్నగా మారింది. పోక్సో వంటి గంభీరమైన నేరంలో నిందితుడికి బెయిల్ రావడమంటే వ్యవస్థలోని వైఫల్యాన్ని సూచిస్తోంది. న్యాయస్థానంలో వాదనలు సరిగ్గా వినిపించలేదా లేదా నిందితుడు అధికారులను మేనేజ్ చేశాడా అనే అంశంపై సమగ్రమైన దర్యాప్తు జరగాల్సిన అవసరం కనిపిస్తోంది. నిజం నిగ్గు తేల్చాల్సిందే. నిందితుడు రాజ్ కుమార్ భారీగా లంచం ఇచ్చి పోలీసుల సహకారంతోనే జైలు నుంచి విడుదలయ్యాడని విజయశాంతి ఘాటుగా విమర్శించారు. మీడియాలో వచ్చిన కథనాలు ప్రజలను షాక్‌కు గురిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. డబ్బులకు కక్కుర్తి పడి నేరస్థులను బయటకు వదిలేయడం వల్లనే ఇప్పుడు ఆరుగురు అమాయకులు బలి అయ్యారని ఆమె మండిపడ్డారు. వ్యవస్థలో ఉన్న లోపాల వల్ల బాధ్యతాయుతమైన పోలీసులు చేస్తున్న పనులు ప్రజా భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నాయి. అప్పనంగా ప్రజల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆమె నిలదీశారు. లంచం తీసుకున్న అధికారుల పాత్రను కూడా కఠినంగా విచారించాలని ఆమె డిమాండ్ చేశారు. నిందితుడికి సహకరించిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. నేరస్థులకు కొమ్ముకాసే పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆమె సూచించారు. రాష్ట్రంలో మహిళా భద్రతపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయని విజయశాంతి ఆందోళన చెందారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని గొప్పలు చెప్పుకునే పాలకులు ఇప్పుడు ఈ ఘటనపై సమాధానం చెప్పాలి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, మహిళలు బయటకు రావాలంటేనే భయపడే వాతావరణం నెలకొందని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరికలు జారీ చేశారు. బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధిగా నేను ఈ అంశాన్ని వదిలేది లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం మొండివైఖరిని వీడాలి. కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారానే భవిష్యత్తులో ఇటువంటి నేరాలు జరగకుండా చూడవచ్చు. మహిళా భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. అధికారులు పారదర్శకతను పాటిస్తేనే వ్యవస్థలు బలోపేతం అవుతాయి. మహిళలు ధైర్యంగా ఉండేలా ప్రభుత్వ చర్యలు ఉండాలి. పోలీసు యంత్రాంగం తమ విధులను విస్మరించి రాజకీయాలకు తలొగ్గడం వల్లనే నేరగాళ్లు రెచ్చిపోతున్నారని విజయశాంతి అభిప్రాయపడ్డారు. ప్రజా భద్రతను కాపాడాల్సిన వారే నేరస్థులకు సహకరిస్తే సామాన్య ప్రజల గతి ఏమిటని ఆమె ప్రశ్నించారు. షాబాద్ ఘటన కేవలం ఒక్క కుటుంబానికి పరిమితమైన సమస్య కాదు, ఇది మొత్తం సమాజ భద్రతకు సంబంధించిన విషయం. వ్యవస్థలో ఉన్న కుళ్లును తొలగించకపోతే భవిష్యత్తులో మరిన్ని దారుణమైన మరణాలను చూడాల్సి వస్తుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణను చేపట్టాలి. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలను, పోలీసుల వైఫల్యాలను బయటకు తీసుకురావాలి. అప్పుడే మరణించిన కుటుంబ సభ్యులకు కనీస న్యాయం జరుగుతుంది. లేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు తప్పదు. ప్రజలు చైతన్యవంతంగా ఉండి వ్యవస్థలపై ఒత్తిడి తీసుకురావాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లడం సాధ్యమవుతుంది. పోలీసులు ఇకనైనా తమ పనితీరును మెరుగుపరుచుకోవాలి. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు ఎటువంటి రాజీ పడకూడదని విజయశాంతి స్పష్టం చేశారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే, నేరం జరగకుండా చూడటమే అసలైన పోలీసు బాధ్యత. పోక్సో కేసు నిందితుడు మళ్ళీ ఇలాంటి దారుణానికి పాల్పడటం వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతోంది. పర్యవేక్షణ లోపం వల్లనే హంతకుడు ఆరుగురిని పొట్టన పెట్టుకున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# 16 ఏళ్లుగా పూర్తికాని బేతోలు పీహెచ్సీ

- 16 ఏళ్ల నిర్లక్ష్యం... బేతోలు ప్రజలకు అందని ఆరోగ్య హక్కు!.. 16 ఏళ్లుగా పూర్తికాని బేతోలు పీహెచ్సీ
- వైద్య సేవలకు ప్రజల ఎదురుచూపులు.. నిర్మించారు... కానీ ప్రారంభించలేదు! ప్రజాధనం వృథా

- ముళ్లపొదల్లో చిక్కుకున్న పీహెచ్సీ.. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం
- అద్దె భవనంలోనే వైద్య సేవలు.. శాశ్వత భవనం మాత్రం మూతపడిందే
- వినతులు, ఫిర్యాదులు, గ్రీవెన్స్‌లు... స్పందన మాత్రం శూన్యం
- గ్రామీణుల ఆరోగ్యంతో చెలగాటం ఆడొద్దని అధికారులకు హెచ్చరిక
- కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం ప్రజలకు అందని ద్రాక్ష
- ప్రహరీ గోడతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్
- ప్రజల ఓర్పుకు హద్దుంది... ఇక చర్యలే కావాలని షేక్ ఖాదర్ బాబా స్పష్టం
- వెంటనే భవనం పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి






**మహబూబాబాద్, విశాల భారతి:**

**"16 ఏళ్ల నిర్లక్ష్యం... ప్రజల ఆరోగ్య హక్కుకు తాళం**

బేతోలు గ్రామంలో 16 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) భవనం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా మారిందని సామాజిక కార్యకర్త షేక్ ఖాదర్ బాబా ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మాణం ప్రారంభించిన భవనాన్ని స్లాబ్ దశలోనే నిలిపివేయడం వల్ల గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందకుండా పోయాయని విమర్శించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో ఇలాంటి నిర్లక్ష్యం క్షమించరానిదని పేర్కొన్నారు.

**"ముళ్లపొదల్లో పీహెచ్సీ... అద్దె భవనంలో వైద్యం"**

పీహెచ్సీ భవనం చుట్టూ ముళ్లపొదలు, పిచ్చి చెట్లు పెరిగి శిథిలావస్థకు చేరిందని షేక్ ఖాదర్ బాబా తెలిపారు. శాశ్వత ప్రభుత్వ భవనం నిర్మించి వదిలేయడంతో, ప్రస్తుతం అద్దె భవనంలో వైద్య సేవలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురైతే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.


**"వినతులు విన్నా స్పందన లేదు... ప్రజల సహనానికి హద్దుంది"**

గ్రీవెన్స్ కార్యక్రమాల్లో ఫిర్యాదులు ఇచ్చినా, అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని షేక్ ఖాదర్ బాబా తెలిపారు. ప్రజల సహనాన్ని ఇకపై పరీక్షించవద్దని, వెంటనే అసంపూర్తి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## "ఇప్పటికైనా స్పందించండి.. బేతోలు పీహెచ్సీని ప్రజలకు అంకితం చేయండి"

ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి పీహెచ్సీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని షేక్ ఖాదర్ బాబా కోరారు. భవనానికి ప్రహరీ గోడ, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నిచర్, వైద్య పరికరాలు వంటి కనీస మౌలిక వసతులు కల్పించి, అద్దె భవనం నుంచి శాశ్వత ప్రభుత్వ భవనానికి వైద్య సేవలను తరలించి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

–షేక్ ఖాదర్ బాబా





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- రెండు పడకల గదులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, జిల్లా (విశాల భారతి)**



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రెండు పడకల గదుల ఇళ్ల పనులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద 90 రోజుల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ డీఈలు, పంచాయతీ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలిచేలా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను చైతన్యపరుస్తూ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తయిన నిర్మాణాలకు బిల్లులు ఆలస్యం కాకుండా విడుదలయ్యేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద 90 రోజుల ఉపాధి కల్పన లక్ష్యాలను సాధించేందుకు గ్రామస్థాయిలో అన్ని అభివృద్ధి పనులను ప్రాధాన్యంతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి, అంతర్గత పనులు మిగిలి ఉంటే వాటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు (ఐహెచ్‌హెచ్ఎల్) నిర్మాణాల పురోగతినీ సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) హౌసింగ్ పీడీ పురుషోత్తం, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్‌తో పాటు జిల్లాలోని అన్ని మండలాల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# ఆభరణాల కోసం మహిళ హత్య

**నిందితుడికి జీవిత ఖైదు, రూ.25 వేల జరిమానా**



**విశాలభారతి, మెదక్ :** ఒంటరిగా సంచరించే మహిళలను లక్ష్యంగా చేసుకుని ఆభరణాల కోసం హత్యకు పాల్పడిన నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నర్సాపూర్ పట్టణానికి వచ్చిన బుజలి అనే మహిళతో కేతావత్ గోపాల్ పరిచయం పెంచుకుని నమ్మకం కల్పించాడు. అనంతరం ఆమెను ఆటోలో శ్రీనివాస వైన్స్‌కు తీసుకెళ్లి మద్యం కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి నర్సాపూర్ శివారులోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కలిసి మద్యం సేవించాడు. మహిళ మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దోచుకోవాలనే ఉద్దేశంతో ఆమెను హత్య చేసి పరారయ్యాడు. మహిళ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు 2025 మార్చి 25న నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ లింగం మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మహిళతో కలిసి వెళ్లిన ఆటోను గుర్తించిన పోలీసులు, ఆటో డ్రైవర్‌ను విచారించి వారు దిగిన ప్రాంతాన్ని గుర్తించారు. అక్కడ అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టగా కుళ్లిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసును హత్యగా మార్చి దర్యాప్తు వేగవంతం చేశారు. అప్పటి నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి పక్కా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్పించిన వాదనలు, పోలీసుల ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడు కేతావత్ గోపాల్‌పై నేరం రుజువైందని నిర్ధారించారు. దీంతో అతనికి జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.



# ఉల్సాయిపాలెం పాఠశాలలో ఘనంగా పంచ భోజన తిథి కార్యక్రమం

**అడవిదేవులపల్లి విశాల భారతి**

ఉల్సాయిపాలెం పాఠశాలలో సెంట్రల్ గవర్నమెంట్ ప్రతిష్ఠాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం పోషణ్ పంచ భోజన తిథి భోజనం కార్యక్రమం ఉల్సాయిపాలెం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంఈఓ రమావత్ వరలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మెనూ ప్రకారం బలవర్ధకమైన ఆహారాన్ని అందించడమే ఈ 'తిథి భోజనం ముఖ్య ఉద్దేశమన్నారు. సమాజంలోని దాతలు తమ పిల్లల పుట్టినరోజులు,వివాహ వేడుకలు,పెద్దల జయంతి వర్ధంతి వంటి వివిధ సందర్భాలలో పాఠశాల విద్యార్థులకు పండ్లు, కూరగాయలు,చికెన్‌తో కూడిన పౌష్టికాహారాన్ని అందించడానికి పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు దాతల సహకారంతో మెనూ ప్రకారం పౌష్టికాహారం,పండ్లు,కూరగాయలు చికెన్‌తో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించడమే సెంట్రల్ గవర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని అన్నారు.సమాజంలోని దాతలు తమ పిల్లల పుట్టినరోజులు, వివాహ వేడుకలు,పెద్దల జయంతి వర్ధంతి వంటి శుభకార్యాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు భోజన వసతి కల్పించడానికి ముందుకు రావాలని ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసిందన్నారు.ఈ పథకంలో భాగంగా, ఉల్సాయిపాలెం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారిని రమావత్ వరలక్ష్మి మనవడు మిధాన్ష్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేక చికెన్ భోజనం,అరటి పండ్లు,చాక్లెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించిన ఎంఈఓ వరలక్ష్మి కుటుంబ సభ్యులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న చిరంజీవి మిధాన్ష్‌కి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలతో దాతలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండగా నిలవాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇ.రమేష్,ఉపాధ్యాయ బృందం,చంద్రశేఖర్,రామకృష్ణ,సింధు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులివ్వాలి
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరు వెంటనే ప్రారంభించాలి
- జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులివ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్
- సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలి
- హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్
- హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల నిరసన




**ముషీరాబాద్ విశాల భారతి:**

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం ప్రకటించినప్పటికీ, ఆ ప్రక్రియ ముందుకు సాగటంలేదని అన్నారు. ఇండ్ల జాగల మంజూరుకు సంబంధించి మంత్రివర్గ ఉప సంఘానికి స్పష్టమైన ఆదేశాలివ్వాలని సీఎంను కోరారు. టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం హెచ్ యు జే ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, డీఆర్వో నారాయణని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ మాట్లాడుతూ...నిబంధనల పేరుతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. అర్హత ఉంటే నిబంధనలను సడలించైనా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సబ్ కమిటీ పేరుతో కాలయాపన జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్ యూజే కార్యదర్శి బి జగదీశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చిన ఆర్టీసీ బస్ పాస్ లకు సంబంధించి 1/3 ఫేర్ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని చెప్పారు. టోల్ చార్జీలు, సెస్ పేరుతో జర్నలిస్టులపై అదనపు భారం పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికే అమలవుతున్న రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని సూచించారు. హైదరాబాద్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు మెట్రో రైలులో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. హెచ్ యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంధ్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్ మాట్లాడుతూ. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని అన్నారు. ఈనెల 15న హైదరాబాద్ లో ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. డీజేఎఫ్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారిలో నిర్లక్ష్యం సరికాదన్నారు. హెచ్ యూజే టీడబ్ల్యూజేఎఫ్ కార్యక్రమాలకు డీజేఎఫ్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె నిరంజన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు చిట్యాల మధుకర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు బి దామోదర్, పీ సర్వేశ్వర్ రావు, ఎం రమేష్, జీ వీరేష్, ఎస్ రమేష్, బి కాలేబ్, జీ రేణయ్య, సహాయ కార్యదర్శులు ఎం జీవన్ రెడ్డి, ఎస్ మాధవ రెడ్డి, పి లక్ష్మణ్ రావు, కార్యవర్గ సభ్యులు కె లలిత, పీ విజయ, టీ రాజేష్ కుమార్ , బస్వరాజు, రాజశేఖర్, వెంకట్ , వినోద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో భగ్గుమన్న బీసీ సంఘాలు

**ఎల్బీనగర్ విశాల భారతి :** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి బీసీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆడియో క్లిప్లు బయటికి రావడంతో బీసీ సంఘాలు భగ్గుమన్నాయి.యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడుజక్కిడి శివచరణ్ రెడ్డి బీసీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆడియో క్లిప్ లు బయటికి రావడంతో బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. ముఖ్యంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలైన ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్కు చెందిన ఈశ్వరమ్మ యాదవ్పై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని బీసీ సంఘాల నాయకులు ఆరోపించారు. ఈశ్వరమ్మకు మద్దతుగా యాదవ, పద్మశాలి, ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు సోమవారం మన్సూరాబాద్ డివిజన్లోని ఈశ్వరమ్మ ఇంటి వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేసి, శివచరణ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం శివచరణ్ రెడ్డి ఇంటిని ముట్టడించారు. ఈ క్రమంలో శివచరణ్ రెడ్డి, ఈశ్వరమ్మ మద్దతుదారుల మధ్యన రాళ్లదాడి చోటు చేసుకోవడంతో పోలీసులు ఇరువర్గాలపై లాఠీఛార్జ్ చేసి, చెదరగొట్టారు. ముందుగా జరిగిన సమావేశంలో బీసీ సంఘాల నాయకులు మాట్లాడారు.





**బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అగ్రవర్ణాల దురహంకారానికి నిదర్శనమన్నారు. రెడ్డి నాయకులు బీసీ నాయకులను రాజకీయంగా ఎదగకుండా మానసికంగా, పార్టీపరంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే జక్కిడి శివచరణ్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్దఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హుందాగా వ్యవహరించాలని సూచించారు. వృద్ధురాలైన సీనియర్ నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్కు సీఎం రేవంత్ రెడ్డి చిన్న నామినేటెడ్ పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓసీ నాయకుడు ఓర్వలేరా? అని ప్రశ్నించారు. మహిళలపట్ల గౌరవాన్ని పాటించాలని సూచించారు. ఈశ్వరమ్మ యాదవ్పై అనుచిత వ్యాఖ్యలు తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. దీంతో కిలో మీటర్లగా భారీగా ట్రాఫిక్ జామై వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు, అఖిలపక్ష పార్టీ నాయకులు, ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ శివార్లలో అంతర్రాష్ట్ర వాహన చోరుల ముఠా గుట్టురట్టు

**పేట్ బషీరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్**



**సైబరాబాద్ విశాల భారతి :** రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలు, శివార్లను వణికించిన అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠా ఆట కట్టించారు పేట్ బషీరాబాద్ పోలీసులు. గుట్టుచప్పుడు కాకుండా అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో రెచ్చిపోతూ క్షణాల వ్యవధిలో ద్విచక్ర వాహనాలను మాయం చేస్తున్న ముగ్గురు కీలక నిందితులను ప్రత్యేక పోలీసు బృందాలు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నాయి. వారి నుంచి సుమారు లక్షల రూపాయల విలువైన 21 మోటార్‌సైకిళ్లు, ఒక సుజుకి ఎర్టిగా కారు, మొబైల్ ఫోన్లతో పాటు తాళాలు పగలగొట్టేందుకు ఉపయోగించే మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా అరెస్టుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న 19 ప్రతిష్ఠాత్మక వాహన చోరీ కేసులను పోలీసులు ఛేదించడం గమనార్హం. ఈ భారీ చోరీల ముఠా గుట్టురట్టు చేసిన వివరాలను మేడ్చల్ డివిజన్ ఏసీపీ సి.హెచ్. శంకర్ రెడ్డి, అదనపు డీసీపీ పురుషోత్తం సమక్షంలో పోలీసులు వెల్లడించారు. నగరంలో వరుసగా జరుగుతున్న బైక్ దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు, మైసమ్మగూడ అప్పారెల్ పార్కు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని విచారించడంతో ఈ భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన నిందితులను బౌరి అశోక్ సింగ్ (19), అయలపురం రఘుపతి అలియాస్ రఘు (22), బండి ప్రణీత్ అలియాస్ సోను (23)లుగా గుర్తించారు. వీరిపై గతంలోనూ తెలంగాణలోని పలు పోలీస్ స్టేషన్లలో అనేక క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. కాగా, ఈ ముఠాలో భాగస్వాములుగా ఉన్న మరో ఇద్దరు బాల నేరస్తులతో పాటు చైతన్య అలియాస్ సన్నీ, సురేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు.పోలీసుల లోతైన విచారణలో నిందితుల నేరాల శైలి చూసి అధికారులు సైతం విస్మయానికి గురయ్యారు. నిందితులంతా పాత పరిచయస్తులేనని, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించేందుకు ఒక వ్యవస్థీకృత ముఠాగా ఏర్పడ్డారని తేలింది. వీరంతా మొదట ఒక సుజుకి ఎర్టిగా కారును సమకూర్చుకుని, అర్ధరాత్రి వేళల్లో వివిధ కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ల వద్ద రెక్కీ నిర్వహించేవారు. జనసంచారం తక్కువగా ఉన్న సమయాన్ని చూసి, కారు దిగి తాము వెంట తెచ్చుకున్న మాస్టర్ కీలు, కట్టర్లు, స్క్రూడ్రైవర్లతో క్షణాల వ్యవధిలో బైకుల హ్యాండిల్ లాకులను విరగ్గొట్టేవారు. కారు రక్షణగా ఉండటంతో ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా, దొంగిలించిన బైకులను వేగంగా వేరే ప్రాంతాలకు తరలించేవారు.తెలంగాణలోని హైదరాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు నగరాల్లో ఈ ముఠా వరుస దొంగతనాలకు పాల్పడింది. దొంగిలించిన నకిలీ నంబరు ప్లేట్లు తగిలించి గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలకే విక్రయించేందుకు నిందితులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. కేవలం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఆరు కేసులు నమోదు కాగా, నిందితుల ఇచ్చిన సమాచారంతో రెండు రాష్ట్రాల్లో నమోదైన మొత్తం 19 కేసుల మిస్టరీ వీడింది.నిందితుల నివాసాలు, వారు దాచిన రహస్య స్థావరాలపై దాడులు చేసిన పోలీసులు 21 బైకులతో పాటు చోరీలకు వాడిన కారును స్వాధీనం చేసుకున్నారు. దాంతో పాటు నేరాలకు ఉపయోగించిన రెండు మాస్టర్ కీలు, రెండు కట్టర్లు, రెండు స్క్రూడ్రైవర్లు, ఐదు ఎలక్ట్రికల్ స్విచ్‌లు, మూడు మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. పట్టుబడిన నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. చాకచక్యంగా వ్యవహరించి ఈ అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న పేట్ బషీరాబాద్ పోలీస్ బృందాన్ని కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఎస్‌ఐఆర్‌కు 50 శాతం పూర్తి

- **మొత్తం 34,170 మంది ఓటర్లలో 17,726 మంది ధ్రువీకరణ పూర్తి**
- **జూలై 24 నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం : బింగి దేవదాస్ గౌడ్.**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి దేవదాస్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజు మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ.. మండల పరిధిలో మొత్తం 34,170 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 17,726 మంది ఓటర్ల ధ్రువీకరణ పూర్తి కావడంతో 50 శాతం ఎస్‌ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. మండలంలోని ఓటర్ల వివరాల సేకరణలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు చేపడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు 96 శాతం గృహాలను బీఎల్‌ఓలు సందర్శించగా, సుమారు 30 శాతం మంది ఓటర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ నాటికి ఎస్‌ఐఆర్ ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారని, అందుకు ప్రతి ఓటరు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. జూలై 23వ తేదీలోగా బీఎల్‌ఓలకు అవసరమైన వివరాలు, పత్రాలు అందజేసి ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేందుకు ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని బింగి దేవదాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విషం సేవించి యువకుడు మృతి
## శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**రాజేంద్రనగర్,విశాల భారతి :** శంషాబాద్ మండలంలోని పాలమకుల గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు విషం సేవించి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పాలమకుల గ్రామానికి చెందిన పోచన్నగారి శ్రీకాంత్ (29), ప్రైవేట్ ఉద్యోగి, సుమారు 8 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన బేబీ ప్రియాతో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత కొంతకాలంగా కుటుంబంలో వివాదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ నెల 10వ తేదీ సాయంత్రం సమయంలో శ్రీకాంత్ ఇంటి వద్ద గొడవ జరుగుతోందని అతని భార్య బేబీ ప్రియా ఫోన్ ద్వారా తన అత్తకు సమాచారం అందించింది. వెంటనే అక్కడికి చేరుకున్న తల్లి యెల్లమ్మ గొడవను ఆపి, సంబంధిత వ్యక్తులను అక్కడి నుండి పంపించింది. అనంతరం శ్రీకాంత్ ఇంటి నుండి వెళ్లి రాత్రి తిరిగి వచ్చి పడుకున్నాడు. తరువాతి రోజు తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో శ్రీకాంత్ తన తల్లికి తాను విషం సేవించానని తెలియజేయడంతో, వెంటనే కుటుంబ సభ్యులు అతడిని జానంపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ 12వ తేదీ సాయంత్రం సమయంలో శ్రీకాంత్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి తల్లి యెల్లమ్మ ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి ఇంటిపై రాళ్లదాడి

- **యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యురాలి మనుమడు, అనుచరులపై ఆరోపణలు**
- **పోలీసులకు ఫిర్యాదు చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డి**



**యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఇంటి మీద పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ మనుమడు సురేష్ యాదవ్ దాడి ఫోటో**

**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి నివాసంపై రాళ్లదాడి జరిగినట్లు ఆయన ఆరోపించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ..యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ మనుమడు తన అనుచరులతో కలిసి తన ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను కులానికి ఆపాదిస్తూ యాదవ సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టి, తన నివాసానికి వచ్చి రాళ్లతో దాడి చేయడంతో పాటు తన వెంట ఉన్న యువజన కాంగ్రెస్ నాయకులపై దాడి చేసి గాయపరిచారని తెలిపారు. ఈ ఘటనకు ఎల్‌బీనగర్ పోలీసు సిబ్బందే ప్రత్యక్ష సాక్షులని పేర్కొన్నారు. గత కొంతకాలంగా కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించి తాను మాట్లాడని మాటలను మాట్లాడినట్లుగా సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, తాను పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ లేదా యాదవ సామాజిక వర్గాన్ని కించపరిచినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే ప్రచారాన్ని ఆధారంగా చేసుకుని తనపై దాడికి పాల్పడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గం తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఇటువంటి చౌకబారు రాజకీయాలకు పాల్పడుతోందని జక్కిడి శివచరణ్ రెడ్డి ఆరోపించారు. తనపై జరిగిన దాడిని ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మధు యాష్కీ గౌడ్ ఖండించకపోవడం బాధాకరమని, సంఘటనను చూస్తూ ఉండిపోయారని విమర్శించారు. తనపై జరిగిన దాడి, సోషల్ మీడియాలో జరిగిన తప్పుడు ప్రచారం అంశాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి పూర్తి వివరాలు వివరిస్తానని తెలిపారు. అలాగే తనపై తప్పుడు పోస్టులు చేసిన వారిపై, దాడికి పాల్పడినట్లు ఆరోపిస్తున్న ఈశ్వరమ్మ అనుచరులపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించినట్లు వెల్లడించారు.

## పిల్లలలో నూలి పురుగుల
## నివారణ ద్వారా రక్తహీనత తగ్గించవచ్చు

- **పోషకాహార వంటి సమస్యలను, శారీరక ఎదుగుదలకు దోహదపడుతుంది**
- **రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్ మయి**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లాలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఎన్ డి డి కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ డా. కిరణ్ మయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం సమీపంలోని నల్లకంచె ,గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కళాశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డా. కిరణ్ మయి విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల్లో నులి పురుగుల నివారణ ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంతో పాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రతి చిన్నారికి ఈ మాత్రలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి మాట్లాడుతూ, జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన బాలబాలికలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. షీబా, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. సత్యరత్న, వైద్య అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థినులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా కేసముద్రంలో డీసీసీ బ్యాంక్
# తాత్కాలిక ఫైర్ స్టేషన్ ప్రారంభం

- **ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం**
- **ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్, కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొనడం**
- **విద్యార్థులకు నూలు పురుగుల నివారణ మాత్రల పంపిణీ.. కళాశాలలను తనిఖీ చేసిన కలెక్టర్**



**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, (విశాల భారతి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీ) శాఖతో పాటు తాత్కాలిక ఫైర్ స్టేషన్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య మంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, స్టేట్ ఫైర్ డీజీ విక్రం సింగ్ మాన్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ సంయుక్తంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ ద్వారా రైతులు, మహిళా సంఘాలు, స్వయం ఉపాధి వర్గాలకు మరింత చేరువలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, తాత్కాలిక ఫైర్ స్టేషన్ ఏర్పాటుతో అత్యవసర అగ్నిప్రమాదాల సమయంలో వేగంగా స్పందించే అవకాశం కలుగుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు స్థానిక సంస్థల హౌసింగ్ పీడీ పురుషోత్తం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోతు సునీత, జిల్లా ఫైర్ అధికారి శ్రీనాథ్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, డీసీసీ బ్యాంక్ రీజనల్ అధికారి చైతన్య, సీఈవో సుల్తాన్, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ నూలు పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జూనియర్, డిగ్రీ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, వంటశాల, భోజనశాల, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.



## ఏకలవ్య పాఠశాలలో పోలీసుల అవగాహన సదస్సు

- **విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి**
- **విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం**
- **డ్రగ్స్, మత్తు పదార్థాలు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచన**
- **సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన**
- **మైనర్లు వాహనాలు నడపొద్దని.. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచన**
- **450 మంది విద్యార్థుల పాల్గొనికతో విజయవంతమైన అవగాహన కార్యక్రమం**

**కురవి, విశాల భారతి:**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి. శబరిష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కురవి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో విద్యార్థుల భద్రత, చట్టాలపై అవగాహన, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కురవి ఎస్సై సతీష్‌కుమార్, భరోసా కేంద్రం ఎస్సై కుమార్, దీపికా రెడ్డి, మహబూబాబాద్ షీటీం సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ చదువులపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. చెడు స్నేహాలు, మత్తు పదార్థాలు, డ్రగ్స్, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తు కోసం లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే మైనర్లు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు వంటి గోప్యమైన సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ షీ టీం హెల్ప్‌లైన్ 8712656935, అత్యవసర సేవల నంబర్లు 100/112, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181/1091 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బి. లాలు, అధ్యాపక సిబ్బంది, సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీం ఏఎస్ఐ సుధాకర్, కానిస్టేబుళ్లు రమేష్, పార్వతి, ప్రియాంక, భరోసా సిబ్బంది జోష్ణ, రేణుక తదితరులు హాజరయ్యారు. విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన, మహిళల భద్రత, సైబర్ భద్రత, రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

## లునావత్ నరేష్ కుటుంబానికి తోడుగా నిలిచిన
## బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్

- **నరేష్ కుటుంబానికి రూ.15 వేల సాయం.. మానవత్వం చాటిన హెల్పింగ్ హ్యాండ్స్**
- **మానవత్వానికి చిరునామా.. బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్**
- **అకాల మరణంతో కష్టాల్లో పడిన కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక చేయూత**
- **మానవత్వాన్ని చాటుకున్న బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు**
- **గత ఎనిమిదేళ్లుగా నిరుపేదలకు అండగా నిలుస్తున్న సేవా బృందం**
- **ఆపదలో ఉన్న కుటుంబాలకు నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్**
- **గ్రామంలో సేవాభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్**



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:**

కురవి మండలం బంచరాయితండలో అకాల మరణంతో మృతి చెందిన లునావత్ నరేష్ కుటుంబానికి గ్రామంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా బృందం అండగా నిలిచింది. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు స్పందించి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన లునావత్ నరేష్ (తండ్రి శంకర్) రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. ఆయన అకాల మరణంతో భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు జీవనాధారాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా బంచరాయితండలో నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సాయం చేయడం, కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి నిత్యావసర సరుకులు అందించడం, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు తోడ్పాటు అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ముందుగా స్పందించి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందిస్తూ, ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజంలో మానవత్వాన్ని, పరస్పర సహకార భావాన్ని పెంపొందిస్తున్నాయని కొనియాడారు. కష్టకాలంలో తోటి గ్రామస్తులకు చేయూతనందిస్తూ హెల్పింగ్ హ్యాండ్స్ బృందం ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## రెసొనెన్స్ కళాశాలపై చర్యలకు జంకుతున్న అధికారులు

- **బోర్డు లేదు,అసంపూర్తిగా బిల్డింగ్ పనులు**
- **గుట్టుచప్పుడు కాకుండా కళాశాల నిర్వహణ**
- **తల్లిదండ్రులకు కుచ్చుటోపీ పెడుతున్న రెసొనెన్స్ యాజమాన్యం**
- **చరవాణీకి స్పందించని డిఐఈవో**
- **జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు**







**విశాల భారతి రాజేంద్రనగర్ జూలై 13;** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రెసొనెన్స్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రుల విద్యార్థులకు కుచ్చుటోపి పెడుతున్న యాజమాన్యం. ఈ కళాశాలకు బిల్డింగ్ అనుమతులే కాదు కదా విద్యాశాఖ ఇంటర్ బోర్డ్ నుండి కూడా ఎలాంటి సరైన అనుమతులు లేకుండానే లక్షల్లో ఫీజులు దండుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలోనే పాఠ్యపుస్తకలను విక్రయిస్తూన్నారు.ఈ కళాశాలపై విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యాశాఖకు ఫిర్యాదు చేసిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు.జిల్లా డిఐఇఓ కు ఫిర్యాదు చేసేందుకు చేరవాణిలో సంప్రదించగా ఫోన్ ఎత్తి సమాధానం చెప్పిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు.రెసోనెన్స్ కళాశాల యాజమాన్యంతో డిఐఈఓ కుమ్మక్కు అయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ లక్షల్లో ఫీజులు దోచుకుంటూన్నారని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదులకు స్పందించకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాల్లో చెలగాటమాడుతున్న డిఐఈఓపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

## మహిళా భద్రతకు 'సహచరి'

- **మల్కాజిగిరి పోలీసుల వినూత్న కార్యక్రమం**
- **తెలంగాణ పోలీసింగ్‌లో నూతన అధ్యాయానికి నాంది**
- **సెర్ప్ భాగస్వామ్యంతో మహిళల రక్షణకు సమగ్ర కార్యాచరణ**






**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** మహిళల భద్రతను కేవలం చట్టపరమైన అంశంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పోలీస్ కమిషనర్ బడుగుల సుమతి ఆధ్వర్యంలో ప్రారంభమైన 'సహచరి' కార్యక్రమం తెలంగాణ పోలీసింగ్‌లో నూతన అధ్యాయానికి నాంది పలుకుతోంది. మహిళల రక్షణ, సాధికారత, కుటుంబ సంక్షేమం, సామాజిక భద్రత అనే నాలుగు ప్రధాన అంశాలను కేంద్రంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. మహిళల్లో భద్రతా భావన పెంపొందించడంతో పాటు పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడమే దీని ప్రధాన ఉద్దేశంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) భాగస్వామ్యం కావడం ప్రత్యేకతగా నిలిచింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పోలీస్ శాఖ, స్థానిక సమాజం కలిసి పనిచేసే సమగ్ర నమూనాగా 'సహచరి' రూపుదిద్దుకుంది. మహిళలకు సమస్యలు ఎదురైన తర్వాత స్పందించడం కంటే, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, బాధిత మహిళలకు అండగా నిలవడం, అవసరమైన చట్టపరమైన, మానసిక, సామాజిక సహాయాన్ని అందించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యాలని పోలీస్ అధికారులు తెలిపారు.మహిళల భద్రత, గౌరవం, సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రంలో ఆదర్శవంతమైన నమూనాగా నిలవనున్నదని, సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నిరుద్యోగ యువతకు శుభవార్త..!

- **మహబూబాబాద్‌లో జూలై 15న ఉద్యోగ మేళా**
- **మారుతీ ఆగ్రోటిక్ ఫెర్టిలైజర్ టెక్నాలజీస్‌లో మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు నియామకాలు**
- **అనుభవం అవసరం లేదు.. పదో తరగతి నుంచి పై విద్యార్హత ఉన్నవారికి అవకాశం**
- **టూ వీలర్ ఉన్న అభ్యర్థులకు తమ సొంత మండలంలోనే పని చేసే అవకాశం**
- **జిల్లా ఉపాధి కార్యాలయంలో సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఉపాధి అధికారి టి. రజిత సూచన**



**మహబూబాబాద్ జిల్లా (విశాల భారతి):** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 15వ తేదీన జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్‌కు చెందిన మారుతీ ఆగ్రోటిక్ ఫెర్టిలైజర్ టెక్నాలజీస్ సంస్థలో మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీ కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు పని అనుభవం అవసరం లేదని, అభ్యర్థులు టూ వీలర్ కలిగి ఉండాలని, ఎంపికైన వారికి తమ స్వంత మండలంలోనే పనిచేసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి మరియు అంతకంటే పై విద్యార్హతలు కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అభ్యర్థులు జూలై 15, 2026న మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాకు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, అవసరమైన పత్రాలతో హాజరై ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత విజ్ఞప్తి చేశారు.

# సమస్యల వలయంలో నందివనపర్తి హైస్కూల్ ప్రైమరి స్కూల్

- **ప్రభుత్వ స్కూల్లను పట్టించుకోకుండా మొద్దునిద్రలో విద్యాశాఖ**
- **సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ను సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ లో టీచర్స్ 15 మందికి 13 మంది ఉన్నారని, ఇద్దరు టీచర్స్ బదిలీపై వెళ్లిన ఇప్పటికి ఖాళీలు భర్తీ చేయలేదని అన్నారు. 261 మంది విద్యార్థులు, ప్రైమరి స్కూల్ ల్లో 5 మంది టీచర్లు 82 మంది విద్యార్థులు ఉన్నారు 2స్కూల్లాల్లో స్కూలు యూనిపారం కొన్ని నోట్ బుక్స్ రాకపోవడం సిగ్గుచేటని ప్రైవేట్ స్కూల్లకు దిటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతామని చెపుతున్నప్పటికి ప్రభుత్వ స్కూల్లాల్లో చదివే విద్యార్థుల పట్ల ప్రభుత్వనికి ఎంత ప్రేమ ఉందొ దీన్ని బట్టే అర్థమవుతుందని అన్నారు. హైస్కూల్ ముందు వున్నా బాత్ రూములు చెప్తా చదరంతో కూడి ఉన్నదని, మీద మీట మీట లోపట లోట లోట అన్నట్లు, 2 స్కూల్లకు బాతురుములు ఉన్నాయని, ఇవి వాడుకలో లేవని బాతురూములల్లో విపరీతమైన మురికి ఏర్పడి ఈగలు దోమలతో నిండి దుర్వసనతో విద్యార్థులకు రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వెంటనే శుభ్రం చేసి వాడుకలోకి తేవాలని, హైస్కూల్ బాతు రూములల్లో వాటర్ సరిగ్గ రాకపోవడం వలన అపరిశుభ్రంగా ఉన్నవి.క్రిష్ణ వాటర్ భోర్ వాటర్ కలిపి రావడంవలన విద్యార్థులు టీచర్స్ త్రాగునీరు రోజు 15 డబ్బాలు మినరల్ వాటర్ కొని తాగుతున్నారు. స్కూల్ ఆవరణలో మొత్తం చెట్లు పిచ్చిమొక్కలతో నిండివుంది క్లిన్ గా లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడో నిర్మించిన పాత బిల్డింగ్ రుములు పెచ్చులు ఉడిపోతున్నవి ఎప్పుడు కూలి పోతావోనని విద్యార్థులు టీచర్లు భయాందోళనలో ఉన్నారని స్కూల్ రూములకు ఎప్పోడో కలర్స్ వేసినారు. గోడలకు కలర్స్ వేయాలి మధ్యాహ్నం భోజనం వంటసామాను పెట్టుకునే రూము రేకులు పగిలి పోయి,వర్షం వస్తే వంటసామను తడిచి పోయే ప్రమాదం ఉంది. కొత్త రేకులు వేసి మారమతులు చేయాలి. ప్రభుత్వ స్కూల్లను పట్టించుకోని విద్యాశాఖ కార్పొరేట్ స్కూల్లకు దిటుగా అన్ని రంగాలలో తీర్చిదిద్దుతమనీ సకల సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం పదే పదే ఊపదంపుడు మాటలు చెపుతున్నప్పటికి ఆచరణలో మాత్రం చేతలు లేవు ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరవాలని విద్యాశాఖ మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ స్కూల్లను విజిట్ చేసి కనీస కార్యాలు కల్పించాలి స్కూల్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సమస్యలు పరిస్కరం చేయాలి అన్నారు.ఈ కార్యక్రమం లొ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం జంగయ్య ఎం వెంకటయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి

- **మొండి గౌరెల్లి సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** సర్ ప్రక్రియన నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని మొండి గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి సోమవారం గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు బిఎల్ వో లకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ పత్రాల నమోదును సమగ్రంగా పరిశీలించాలని కొత్త ఫోటోలను అతికించాలని ఆమె స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో పొరపాట్లను సవరించడం కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఎన్నికల సంఘం నియామకాల ప్రకారం ఒక వ్యక్తికి ఒకే చోట ఒక్క ఓటు ఉండాలని, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్ట విరుద్ధమని ఆమె తెలిపారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష జరిమానా పడుతుందని ఆమె ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బడే కుమార్ వార్డు మెంబర్స్ బిఎల్ వో లు హరినాథ్ శ్రీనివాస్ జంగయ్య,విజయలక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్ ఫారాలను ఆన్లైన్లో వీలైనంత త్వరగా సమర్పించాలి

- **నూలి పురుగుల మందులను తప్పకుండా వేయించాలి ఎంపీడీవో రాధా రాణి**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో, నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులకు నూలి పురుగుల మాత్రలు వేశారు. తదనంతరం చింతపట్ల గ్రామ పంచాయతీ (పీఎస్ 14,15,16)ని సందర్శించి, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, ఎస్ఐఆర్ ఫారాలను ఆన్‌లైన్‌లో వీలైనంత త్వరగా సమర్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నర్క్యూడలో సార్ కార్యక్రమంపై సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పిలుపు



**రాజేంద్రనగర్,విశాల భారతి :** శంషాబాద్ మండలంలోని నర్క్యూడ గ్రామంలో సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలోని మహిళా సోదరీమణులు, మహిళా మండలి గ్రూప్ లీడర్లు తమ గ్రూపుల్లో ఉన్న ప్రతి మహిళకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు హవగణ కల్పిస్తూ, ప్రతి రోజు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సార్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా తాను కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. నర్క్యూడ గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమకు సంబంధించిన సార్ ఫారమ్‌లను తప్పనిసరిగా నింపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నర్క్యూడ పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, నేతాజీ క్లబ్ సమీపంలో సార్ ఫారమ్‌లు నింపే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సహాయం అందించేందుక BLO లు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది మరియు మండల్ సార్ స్టాఫ్ అందుబాటులో ఉన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ సార్ ఫారమ్‌లను పూర్తి చేసుకునేలా సహకరించాలని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ కోరారు.

# కరకగూడెం గ్రామపంచాయతీలో ఘనంగా వనమహోత్సవం నిర్వహణ

- **కొద్ది రోజులుగా కొనసాగుతున్న వన మహోత్సవ కార్యక్రమం అధ్యక్షత వహించిన సర్పంచ్ పోలేబోయిన సుజాత**



**విశాల భారత :** కరకాగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం కాలనీలో గ్రామ పరిసరాల్లో మొక్కలను ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, గొగ్గలి వేణు గారు, గొగ్గలి సతీష్, గొగ్గలి రవి ,మరియు గ్రామస్థులు పాల్గొని వనమహోత్సవాన్ని విజయవంతం చేశారు...

# నా గౌడ్ కులం నాకు తల్లితో సమానం

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్ మోహన్ గౌడ్**
- **సోషల్ మీడియాలో తప్పడు ప్రచారం.. జక్కిడి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను నేను తీవ్రంగా కండిస్తున్న**



**ఎల్బీనగర్, విశాల భారతి :** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, పోస్టుల ద్వారా తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామ్మోహన్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. టీపీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి గౌడ కులాన్ని దూషిస్తూ తనపై వ్యాఖ్యలు చేశారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, బీసీ సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తన వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, తాను గౌడ కులాన్ని కించపరిచేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. తనకు అన్ని కులాల ప్రజలతో సమానమైన సాన్నిహిత్యం ఉందని, తన సొంత కులాన్ని తానే అవమానించే వ్యక్తిని కాదని తెలిపారు. అలాగే, సొంత పార్టీ నాయకులపై గానీ, ఇతర కులాలపై గానీ తాను ఎప్పుడూ అనుచిత వ్యాఖ్యలు చేయలేదని పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న నాయకుల మధ్య విభేదాలు సృష్టించాలనే ఉద్దేశంతో కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యకర్తలు ఇటువంటి పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తనపై టీపీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ అధిష్టానం త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేశారు. అదేవిధంగా, తప్పుడు వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వ్యక్తులపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంఘం నాయకులు చామకూరి రాజు, కే.వి. గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, రాజు, దుర్గయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : టిడబ్ల్యూజేఎఫ్ ధర్నా




- **రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన.. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**
- **సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వాన్ని కోరిన జర్నలిస్టులు**

**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** రంగా రెడ్డి జిల్లా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు శేరిబాయి గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు అందజేయడంతో పాటు ప్రమాద బీమా, సంక్షేమ నిధి, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్‌లో విధులు నిర్వహించే జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మీడియా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించేందుకు శాశ్వత విధానాన్ని రూపొందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎండి ఖాజాపాషా , శ్రీనివాసచారి, చంద్రశేఖర్, మున్నూర్ అలీఖాన్, శ్రీశైలం, నర్సింహారెడ్డి, రాజశేఖర్ తదితరులతో పాటు హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి, కందుకూరు, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, గండిపేట ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన




**పాల్వంచ విశాల భారతి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రం (మెమోరాండం) సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సంక్షేమం, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు:**

- జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అమలు చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలి.
- అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యాన్ని కల్పించాలి.
- జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలి.
- ప్రభుత్వమే ఉచిత బీమా సౌకర్యాన్ని అందించాలి.
- జర్నలిస్టుల సంక్షేమ నిధిని బలోపేతం చేయాలి.
- జర్నలిస్టుల భద్రతకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలి.
- మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూ జర్నలిస్టుల హక్కులను కాపాడాలి.

ఈ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్

**విశాల భారతి, మెదక్ ప్రతినిధి :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భూభారతికి సంబంధించిన 32, పెన్షన్లకు సంబంధించిన 10, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన 12, ఇతర సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులు కలిపి మొత్తం 76 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా పనిచేసి అర్జీదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ ప్రజా తీర్పును తాకట్టు పెట్టారు

- **బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన**



**శేరిలింగంపల్లి విశాల భారతి;** బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి, కాంగ్రెస్ పార్టీలోకి మారిన స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వైఖరిని నిరసిస్తూ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం రోడ్లపైకి వచ్చి భారీ నిరసన చేపట్టాయి. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, ఆ ప్రజా తీర్పును కాంగ్రెస్‌కు తాకట్టు పెట్టిన వలస పక్షి ఎమ్మెల్యే గాంధీ అని మండిపడ్డారు. పార్టీ మారి నేటికి రెండేళ్లు పూర్తయిందని, దమ్ముంటే ఆయన తన పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు.బీఆర్ఎస్ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీకి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కంటే పీఏసీ పదవి, సొంత వ్యాపారాల అభివృద్ధే ముద్దని ఎద్దేవా చేశారు. ఆయన స్వార్థం కోసం పార్టీలు మారినా శేరిలింగంపల్లి సమస్యలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతి పెద్ద ఐటీ కారిడార్ అయిన శేరిలింగంపల్లిలో ట్రాఫిక్, డ్రైనేజీ కష్టాలను గాలికి వదిలేసి, తన వ్యాపార సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికే ఆయన అధికార పార్టీకి అమ్ముడుపోయారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మియాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద చైన్‌స్నాచర్ అరెస్ట్

- **వృద్ధురాలి బంగారు ఆభరణాలు స్వాధీనం**






**సైబరాబాద్ విశాల భారతి ;** మియాపూర్ ఎక్స్‌రోడ్డు బస్టాప్ వద్ద ఓ వృద్ధురాలి మెడలోని బంగారు ఆభరణాలను లాక్కెళ్లిన ఘటనను పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాల దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి క్రాంతినగర్‌లోని పీఎన్ఆర్ రెసిడెన్సీకి చెందిన ఒడ్డిరాజు భారతి తన భర్త దామోదర్‌రావుతో కలిసి హన్మకొండలో జరిగిన బంధువుల కార్యక్రమానికి వెళ్లి ఆర్టీసీ బస్సులో మియాపూర్ ఎక్స్‌రోడ్డుకు చేరుకున్నారు. రాత్రి సుమారు ఎనిమిదిన్నర గంటల సమయంలో బస్టాప్ వద్ద భారతి వేచి ఉండగా, ఆమె భర్త ఓలా ఆటో బుక్ చేయడంలో నిమగ్నమయ్యారు. ఆటో వచ్చిన తర్వాత డ్రైవర్‌తో మాట్లాడుతున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి భారతి మెడలో ఉన్న 33 గ్రాముల మంగళసూత్రం, 35 గ్రాముల చంద్రహారాన్ని ఒక్కసారిగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడిని గుర్తించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురానికి చెందిన, ప్రస్తుతం కాళాపురం బస్తీలో నివాసముంటున్న కుక్కల నరేంద్ర ఈ చోరీకి పాల్పడినట్లు నిర్ధారించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 25.5 గ్రాముల బంగారు పూసల గొలుసు, 14.7 గ్రాముల బరువున్న రెండు మంగళసూత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తైన తర్వాత స్వాధీనం చేసుకున్న ఆభరణాలను బాధితురాలికి అప్పగించనున్నట్లు వెల్లడించారు.

# ముచ్చింతల్ సమతామూర్తి కేంద్రంలో వైభవంగా రామానుజాచార్యుల ఆరుద్ర నక్షత్ర తిరుమంజన సేవ





**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ పరిధిలోని ముచ్చింతల్ శ్రీరామనగరంలోని సమతామూర్తి కేంద్రం సోమవారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. భగవద్రామానుజాచార్య స్వామివారి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష తిరుమంజన సేవను ఘనంగా నిర్వహించారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమం ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైంది. అహోబిల జీయర్ స్వామిజీతో పాటు సమతామూర్తి ప్రధాన అర్చకులు శ్రీమాన్ రఘుదత్తాచార్య స్వామివారు వేద మంత్రోచ్చారణల మధ్య అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తికి పాలు, పెరుగు, తేనె, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వర్ణ రామానుజ మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. మంగళహారతులతో కార్యక్రమం ముగిసింది. ఈ మహోత్సవాన్ని దర్శించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీరామనగర ప్రాంగణమంతా రామానుజ కీర్తనలు, వేదఘోషలతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

- చైతన్య జ్యోతి వెలిగించిన చిన్నగూడూరు పోలీసులు
- యువత భవిష్యత్తును కాపాడాలంటే మాదకద్రవ్యాలకు సంపూర్ణంగా స్వస్తి పలకాలి
- హెల్మెట్ ప్రాణరక్షణ కవచమని ఎస్సై కుశకుమార్ స్పష్టం
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాలతో అవగాహన బైక్ ర్యాలీ
- ప్రజలతో మమేకమవుతున్న పోలీసు శాఖకు స్థానికుల ప్రశంసలు



**మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు విశాల భారతి :** మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుంచి శాశ్వతంగా తరిమికొట్టి, యువతను సన్మార్గంలో నడిపించడమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ మరోసారి ప్రజల్లో చైతన్య జ్యోతిని వెలిగించింది. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన గంజాయి వ్యతిరేక అవగాహన బైక్ ర్యాలీ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. స్థానిక ఎస్సై కుశకుమార్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సమాజాన్ని మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడే దిశగా పోలీసు శాఖ చేపడుతున్న కార్యాచరణకు నిదర్శనంగా నిలిచింది. చర్చి ప్రాంగణం నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా రైస్ మిల్లు వరకు సాగింది. చేతుల్లో అవగాహన ప్లకార్డులు, నినాదాలతో పోలీసు సిబ్బంది, యువత, ప్రజాప్రతినిధులు ముందుకు కదిలారు. ర్యాలీ అనంతరం దాశరథి సెంటర్‌లో నిర్వహించిన అవగాహన సభలో ఎస్సై కుశకుమార్ సమాజాన్ని కలవరపెడుతున్న మాదకద్రవ్యాల దుష్పరిణామాలను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ఒక వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతిభద్రతలను, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే విషవృక్షాల వంటివని అన్నారు. యువత క్షణిక ఆనందం కోసం వ్యసనాల బారిన పడితే వారి జీవితాలు అంధకారంలోకి నెట్టబడతాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి, క్రీడలు, సృజనాత్మక ఆలోచనలు, సామాజిక సేవలే యువతకు నిజమైన విజయ మార్గాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించినప్పుడే గంజాయి రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా గంజాయి సాగు, విక్రయం, రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారమే నేర నియంత్రణకు అసలైన బలమని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై కూడా ఎస్సై కుశకుమార్ ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం కేవలం చట్టాన్ని పాటించడం మాత్రమే కాదని, ఇంట్లో తమ కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు ఇచ్చే భద్రతా హామీ అని హృదయాన్ని తాకేలా వివరించారు. ఒక్క నిర్లక్ష్యం జీవితాంతం తీరని విషాదానికి కారణమవుతుందని హెచ్చరిస్తూ, ప్రతి ప్రయాణాన్ని సురక్షితంగా ముగించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మార్గదర్శకాలకు అనుగుణంగా చిన్నగూడూరు పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలకు చేరువగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ఎస్సై కుశకుమార్ విశేష చొరవ కనబరుస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, బాధ్యతాయుతమైన పోలీసింగ్‌కు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గంజాయి రహిత సమాజ నిర్మాణానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. చిన్నగూడూరులో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ, మత్తు పదార్థాల నిర్మూలనకు సమాజమంతా ఏకమవ్వాల్సిన అవసరాన్ని మరోసారి స్పష్టంగా చాటిచెప్పింది

## ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



**వాజేడు జులై 13 విశాల భారతి ;** ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 నియమావళిని ఉల్లంఘిస్తూ జరుగుతున్న అక్రమ భూమి బదిలీలను వాజేడు మండలం అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజన హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న గిరిజన నాయకుడు తోర్రెం సంతోష్ ఆందోళన వ్యక్తం చేశారు.గిరిజనుల భూములు అక్రమంగా గిరిజనేతరుల మరియు ఇతరులకు పేర్లకు బదిలీ అవుతున్నా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల భూ హక్కులను కాపాడేందుకు రూపొందించిన 1/70 నియమావళిని కఠినంగా, రాజీ లేకుండా అమలు చేయాలని ఆయన ప్రభుత్వా జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.అక్రమ భూమి బదిలీలపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గిరిజనుల భూములను తిరిగి వారికి అప్పగించాలని కోరారు. రెవెన్యూ, ఐటీడీఏ మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి 1/70 చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 1/70 చట్టం అమలులో నిర్లక్ష్యం కొనసాగితే గిరిజన సంఘాలతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి కరెంట్ కష్టాల నుండి విముక్తి

- జిల్లా కలెక్టర్, హౌసింగ్ పీడీలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మండవ చంద్రయ్య

**కోదాడ, విశాలభారతి:** గత మూడున్నర సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో మగ్గుతున్న కలకోవ గ్రామ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసుల దీర్ఘకాలిక నిరీక్షణకు తెరపడనుంది. కాలనీలో విద్యుత్ వసతి కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండవ చంద్రయ్య గత మూడు నెలలుగా ప్రత్యేకంగా ఫాలో అప్ చేయడంతో ఈ ప్రక్రియ వేగవంతమైంది.ఇందులో భాగంగా కలకోవ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో కరెంట్ సౌకర్యం ఏర్పాటు కొరకు రూ. 7 లక్షలకు పైగా నిధులను మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు (అప్రూవల్) జారీ చేశారు. ఈ నిధులను త్వరితగతిన విడుదల చేయాల్సిందిగా హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి ఉన్నతాధికారులు నివేదికలను పంపారు. కాలనీ వాసుల ప్రధాన సమస్యను గుర్తించి, నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, అలాగే ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా రికి బాధితుల తరపున మండవ చంద్రయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిధులు త్వరలోనే విడుదలై కాలనీలో శాశ్వతంగా విద్యుత్ దీపాలు వెలుగుతాయని, లబ్ధిదారుల కష్టాలు తీరనున్నాయని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోదాడ రూరల్ ఎస్ఐ యాకూబ్ కు ఘన సన్మానం

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సులోచన రావు ఆధ్వర్యంలో సన్మానం



**కోదాడ, విశాలభారతి:** కోదాడ మండల రూరల్ పోలీస్ స్టేషన్ ఇటీవల ఎస్ఐగా ఎస్.కె. యాకుబును కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సులోచన రావు ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఎస్ఐ యాకోబుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా పూర్ణ, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, ఉత్తం సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి చినకోటయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ యర్రమల నాగార్జున, బండి సత్యం, బండి వీరబాబుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

## జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య



**అడవిదేవులపల్లి విశాల భారతి;** అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని నేడు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ నందు గ్రామ సర్పంచ్ కూరాకుల చిన రామయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో బాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు మధ్యాహ్న భోజనం అనంతరం అల్బెండ జోల్ 400 mg మాత్రలను ఉపాధ్యాయుల పర్యవేక్షణ లో ఇవ్వడం జరిగింది. ఇదే విదంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ రోజున 2882మంది పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలు నిర్దేశిత మోతాదులో ఇవ్వడం జరిగింది గైర్హాజరు మరియు అనారోగ్యం మాప్ అప్ 20/07/2026న సోమవారం ఇవ్వడం జరుగుతుంది అన్ని మండల వైద్యాధికారి సయ్యద్ అజహర్ అహ్మద్, అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సయ్యద్ అజహర్ అహ్మద్, ఉపాధ్యాయులు, ఏ ఎన్ యమ్, ఆశా వర్కర్స్ ఉషారాణి భాగ్యమ్మ నాగేంద్రమ్మ జానకమ్మ మరియు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం



**మరిపెడ, విశాల భారతి:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు మాట్లాడుతూ, చిన్నారుల్లో నులిపురుగుల సమస్యను నివారించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదలలో ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందుకే ప్రభుత్వం అందిస్తున్న నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఏఎన్ఎం నాగమణి మాట్లాడుతూ, నులిపురుగుల నివారణతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం కూడా ఎంతో ముఖ్యమన్నారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం, తాగునీటిని వినియోగించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుడిబండలో ఎన్యుమరేషన్ ఫారాల నమోదు కార్యక్రమం



**కోదాడ, విశాలభారతి:** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో 8, 9, 10వ వార్డులకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారాల నింపే కార్యక్రమం సోమవారం స్థానిక సర్పంచ్ మందుల నాగయ్య సమక్షంలో ఉత్సాహంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులైన ప్రజలందరూ తమ ఎన్యుమరేషన్ ఫారాలను ఖచ్చితమైన వివరాలతో పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన ఫారాలను వెంటనే సంబంధిత అధికారులకు అందజేసి, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ కొక్కడపు సైదులు, బీఎల్ఓ హేమలత, వార్డు సభ్యులు ప్రేమచందు, వంశి, ఎరమాల రోజా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామ పెద్దలు పెరుమాళ వెంకటేశ్వరులు, నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం

- క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్నేహ శబరిష్ విస్తృత పర్యటన
- పట్టణంలో స్వయంగా పర్యటించి ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్
- ప్రజలకు అవగాహన కల్పించడంలో బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు కీలక సూచనలు
- సాంకేతిక సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ డెస్కుల ఏర్పాటు
- రోజుకు మూడుసార్లు టెలీకాన్ఫరెన్స్‌లతో నిరంతర పర్యవేక్షణ



**మహబూబాబాద్, (విశాల భారతి):** మహబూబాబాద్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా జిల్లా స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి ప్రతి అర్హ ఓటరు ఈ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొనేలా చూడాలని సూచించారు. ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని, అందుకోసం హెల్ప్‌లైన్ డెస్కులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా గడువులోపు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం వివిధ శాఖల సాంకేతిక నిపుణులను కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా కొనసాగేందుకు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో స్వయంగా హాజరై ప్రతి దశను పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. దీంతో జిల్లాలో ఎస్ఐఆర్ సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తాం





- రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

**విశాల భారతి గోదావరిఖని ;** 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026, క్లస్టర్-ఏ క్రీడల్లో కాళేశ్వరం జోన్ 48 పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026, క్లస్టర్-ఏలోని 14 ఈవెంట్లు మూడు రోజుల క్రితం విజయవంతంగా ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పోలీస్ కమిషనర్ అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పతక విజేతలను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,జట్టు సమన్వయం, పరస్పర సహకారం, నిరంతర సాధన, లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం వల్లే ఈ స్థాయి విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం జోన్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.పోలీస్ ఉద్యోగంలో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం,జట్టు భావన అత్యంత కీలకమని ఆయన అన్నారు. క్రీడలు ఈ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని,నేరాల దర్యాప్తు నుంచి శాంతిభద్రతల నిర్వహణ వరకు ప్రతి బాధ్యతలో జట్టు సమన్వయం విజయానికి దోహదపడుతుందని తెలిపారు.ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని,ఒకరిపై ఒకరు విశ్వాసం పెంచుకుంటూ సమిష్టిగా పనిచేస్తే మరిన్ని విజయాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో విజయం క్రమశిక్షణ, సమన్వయం, నిరంతర సాధన ఫలితమేనని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు.5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026, క్లస్టర్-ఏలోని 14 ఈవెంట్లలో కాళేశ్వరం జోన్ నుంచి 51 మంది పాల్గొనగా,31 మంది క్రీడాకారులు మొత్తం 48 పతకాలు సాధించారు.వీటిలో 8 బంగారు పతకాలు, 16 వెండి పతకాలు, 24 కాంస్య పతకాలు ఉన్నాయి. పతక విజేతల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన నలుగురు,ములుగు జిల్లా నుంచి ముగ్గురు, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి తొమ్మిది మంది,జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 15 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏవో శ్రీనివాస్, జోన్ సూపరింటెంట్ సందీప్ ,ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, రమేష్, జయశంకర్ భూపాలపల్లి ఆర్ఐ కాసిరామ్, కొమురంభీమ్ ఆసిఫాబాద్ ఆర్ఐ శ్రీనివాస్,ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.




## డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి కరెంట్ కష్టాల నుండి విముక్తి

- రూ. 7 లక్షలకు పైగా నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్
- హౌసింగ్ పీడీలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మండవ చంద్రయ్య


GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE PROJECT DIRECTOR TGHCL SURYAPET DISTRICT



**కోదాడ, విశాలభారతి:** గత మూడున్నర సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో మగ్గుతున్న కలకోవ గ్రామ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసుల దీర్ఘకాలిక నిరీక్షణకు తెరపడనుంది. కాలనీలో విద్యుత్ వసతి కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండవ చంద్రయ్య గత మూడు నెలలుగా ప్రత్యేకంగా ఫాలో అప్ చేయడంతో ఈ ప్రక్రియ వేగవంతమైంది.ఇందులో భాగంగా కాలనీలో కరెంట్ సౌకర్యం ఏర్పాటు కొరకు రూ. 7 లక్షలకు పైగా నిధులను మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు (అప్రూవల్) జారీ చేశారు. ఈ నిధులను త్వరితగతిన విడుదల చేయాల్సిందిగా హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (MD) గారికి ఉన్నతాధికారులు నివేదికలను పంపారు. కాలనీ వాసుల ప్రధాన సమస్యను గుర్తించి, నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, అలాగే ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (PD) గారికి బాధితుల తరపున మండవ చంద్రయ్య ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధులు త్వరలోనే విడుదలై కాలనీలో శాశ్వతంగా విద్యుత్ దీపాలు వెలుగుతాయని, లబ్ధిదారుల కష్టాలు తీరనున్నాయని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీడల్లో బాటసింగారం విద్యార్థుల విజయం

- ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్‌లో అండర్–12, అండర్–14 విభాగాల్లో ప్రథమ స్థానం – పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్న జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు
- విజేతలను అభినందించిన ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రతాప్



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) విద్యార్థులు పైల్వాన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం, సోమవారం నిర్వహించిన ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్-2026-27 పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరోసారి మంచి గుర్తింపు తీసుకువచ్చారు.అండర్-12, అండర్-14 బాలుర విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి పతకాలు, ప్రశంసాపత్రాలు, బహుమతులు అందుకున్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఇగ్నైట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యజమాని రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పతకాలు, ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడంతో పాటు చదువులోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ బాటసింగారం ఎఫ్ఏసీ ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రతాప్ మాట్లాడుతూ.. విజేతలైన డి. తులసిరామ్, డి. శశాంక్, జె. మణి, కె. విఘ్నేష్, కె. రాసయ్య, ఎ. అరవింద్, ఎ. అక్షయ్లను ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదలతో విద్యార్థులు ఈ విజయాన్ని సాధించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇలాంటి విజయాలు పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించి విజయపథంలో నడిపించిన శారీరక విద్యా ఉపాధ్యాయుల సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా సరైన ప్రోత్సాహం, శిక్షణ లభిస్తే అత్యున్నత విజయాలు సాధించగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని వారు పేర్కొన్నారు.

## రెసొనెన్స్ కాలేజ్‌పై ఫిర్యాదులు – అధికారుల మౌనం

- బోర్డు లేదు.. భవనం పూర్తి కాదు.. ఫీజులు మాత్రం లక్షల్లో!
- విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం – యాజమాన్యం బహిరంగ దందా




**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రెసొనెన్స్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రుల విద్యార్థులకు కుచ్చుటోపి పెడుతున్న యాజమాన్యం. ఈ కళాశాలకు బిల్డింగ్ అనుమతులే కాదు కదా విద్యాశాఖ ఇంటర్ బోర్డ్ నుండి కూడా ఎలాంటి సరైన అనుమతులు లేకుండానే లక్షల్లో ఫీజులు దండుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలోనే పాఠ్యపుస్తకలను విక్రయిస్తున్నారు.ఈ కళాశాలపై విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యాశాఖకు ఫిర్యాదు చేసిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు.జిల్లా డిఇఒ కు ఫిర్యాదు చేసేందుకు చేరవాణిలో సంప్రదించగా ఫోన్ ఎత్తి సమాధానం చెప్పిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు.రెసోనెన్స్ కళాశాల యాజమాన్యంతో డిఐఈఓ కుమ్మక్కు అయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ లక్షల్లో ఫీజులు దోచుకుంటూన్నారని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదులకు స్పందించకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాల్లో చెలగాటమాడుతున్న డిఐఈఓపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిమాండ్ చేస్తున్నారు.



# మైత్రీ ఖాతాలో మరో హిట్ ఖాయం..?

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ క్రేజీ లవ్ స్టోరీ 'చెన్నై లవ్ స్టోరీ' థియేట్రికల్ బిజినెస్ పరంగా టాలీవుడ్‌లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. సాయి రాజేష్ కథ, స్క్రీన్‌ప్లే అందించిన ఈ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నైజాం ఏరియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌కు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వెలువడింది. ఈ చిత్ర నైజాం రైట్స్‌ను టాలీవుడ్ లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ కైవసం చేసుకుంది. మైత్రీ సంస్థ ఈ సినిమాను నైజాంలో అడ్వాన్స్ బేసిస్ పై భారీ స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమైంది. సినిమా కంటెంట్‌పై ఉన్న నమ్మకంతోనే ఈ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో శ్రీగౌరి ప్రియ హీరోయిన్‌గా నటిస్తుండగా మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం జూలై 24న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.